

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్. సబ్‌స్క్రైబ్. లైక్.




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 68 | కర్నూలు | గురువారం16-04-2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

**మొదటి సంవత్సరంలో 77 శాతం**

**రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్**

**ఫలితాల్లో అమ్మాయిలదే హవా**



అమరావతి,ఏప్రిల్15(శ్రీచక్ర) : ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్టి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉ ంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు**

**ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో స్థానం**

**పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు**


అమరావతి,ఏప్రిల్15(శ్రీచక్ర) టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించి ంది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్ ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగు తున్నారు. ఇష్టపికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు.29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు.జాతీయ ప్రధాన కార్యదర్శులు-3, జాతీయ ఉపాధ్యక్షులు-18, జాతీయ అధికార ప్రతినిధులు-10రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు-7, రాష్ట్ర ఉపాధ్యక్షులు-16, రాష్ట్ర అధికార ప్రతినిధులు-14, రాష్ట్ర జోనల్ కో-ఆర్డినేటర్లు-10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు-59, రాష్ట్ర కార్యదర్శులు-77 తో పునర్నిర్మించారు.ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు. పార్టీ అత్యున్నత స్థాయి కమిటీ పొలిట్ బ్యూరోలో చోటు దక్కించుకున్న గజపతినగరం మండల పార్టీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మంగళగిరి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గుత్తికొండ ధనుంజయ్ అత్యున్నత స్థాయికి ఎదిగారు. రాష్ట్ర కమిటీలోని 185 మందికి గానూ... 50 మంది మహిళలకు చోటు, పొలిట్ బ్యూరో, జాతీయ కమిటీల్లోనూ మహిళలకు సముచిత స్థానం కల్పించారు.

# గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

**బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి**

సత్యసాయి,ఏప్రిల్15 (శ్రీచక్ర): కుమ్మరవాండ్లపల్లిలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశ్శాలు జారీ చేశారు. ఈ ఘటన వెనుక ఏవైనా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉ ంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఆస్తి నష్టంపైనా పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు మంత్రి సవిత. ఇళ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, అది చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. అయితే, డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వెంకన్న, సంపత్ కుటుంబం డిటోనేటర్ల సహాయంతో కొండల్లో రాళ్లను పగలకొట్టి అమ్ముకుంటున్నారు. వీటిని ఇంట్లో పెట్టడంతో ప్రమాదం జరిగి ఐదుగురు మృతిచెందారు.

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

**మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ**

**ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం**

**వాడీవేడీగా సాగనున్న సమావేశాలు**



న్యూఢిల్లీ,ఏప్రిల్15 (శ్రీచక్ర) : పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజి ంచడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాది ంచింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనల ున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజి ంచాలని ఉ ంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివంకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు.

# కదిరి ప్రమాద ఘటనపై స్పందించిన హోం మంత్రి

అమరావతి, ఏప్రిల్ 15(శ్రీచక్ర) : శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో నలుగురు మరణించగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి అనిత స్పందించారు.శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్,ఎస్పీతో ఫోన్లో మాట్లాడి.. ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని హోం మంత్రి అనిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# రామాలయానికి అనుమతులు ఉన్నాయి

**కేసు వేసిన వారి చర్చిలకే అనుమతులు లేవ్వ**

**ఆకివీడు రామాలయ నిర్మాణంపై డిప్యూటి స్పీకర్**



భీమవరం,ఏప్రిల్15(శ్రీచక్ర) : పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో రామాలయం నిర్మించేందుకు కోటి రూపాయలు సమకూరాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తెలిపారు. నగదు మొత్తం భక్తులే ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. త్వరలో అన్ని అనుమతులతో రామాలయం నిర్మిస్తామని తేల్చి చెప్పారు. ఆకివీడులో రామాలయం ఉ ందని ముందుగా తనకు సాక్షి మీడియా ద్వారానే తెలిసిందని.. రాముడి కోసం వెళ్తే తనపై దాడి చేయించారని డిప్యూటీ స్పీకర్ ఆరోపించారు. అనుమతి లేకుండా రామాలయం కడుతున్నామని న్యాయవాది జడా శ్రావణ్ సహా మరో ఇద్దరు హైకోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ జరిగిందని అన్నారు . ఆలయం, మసీదు, చర్చి నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరని.. పర్మిషన్ లేకుండా రామాలయం కడుతున్నట్లు పిటిషన్ ద్వారా వారు కోర్టుకు చెప్పారన్నారు. అనుమతి లేని చర్చిలపైనా చర్యలు ఉండాలని తానూ చెబుతున్నట్లు రఘురామకృష్ణరాజు తెలిపారు. అయితే, పిటిషన్లు వేసిన వారు నిర్వహిస్తున్న చర్చిలకూ ఎటువంటి అనుమతి లేదని ఆయన ఆరోపించారు. అనుమతులు లేకుండా రామాలయం నిర్మాణం జరగదని కోర్టుకు తాను విన్నవించినట్లు చెప్పుకొచ్చారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులను తాను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన రామాలయం పునర్నిర్మాణానికి అనుమతి ఉండాలని జడా శ్రావణ్ కోర్టులో చెప్పారన్నారు. అదే రూల్ ప్రకారం కల్వరి సతీశ్ ప్రార్థనా మందిరానికి అనుమతి ఉండాలి కదా అని ప్రశ్నించారు. తాడేపల్లిగూడెంలో వారు మీటింగ్ హాలు కడతామని అనుమతి తీసుకుని ఆ తర్వాత చర్చిగా మార్చుకుని ప్రార్థనలు చేస్తున్నట్లు రఘురామ చెప్పారు. ఈ విషయాన్ని అధికారులు గుర్తించి మూడు నెలల కిందటే నోటీసులు ఇచ్చారని తెలిపారు. ఇంతవరకూ దీనిపై వారి నుంచి ఎటువంటి స్పందన రాలేదన్నారు. నంబూరు వద్ద ఉన్న కల్వరి టెంపుల్‌కీ అనుమతి లేదని తర్వాత తేలిందన్నారు. అలాంటి నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు నోటీసులు ఇస్తే కోర్టుకు వెళ్లారని.. ఇలా చాలా చోట్ల ప్రార్థనా మందిరాలను వ్యాపార కేంద్రాలుగా చేసుకుంటున్నారని ఆరోపించారు.

# మహిళా బిల్లుకు ఓకే

**డీలిమిటేషన్ బిల్లుకు నో**

**వ్యతిరేకంగా ఓటేస్తామన్న ఖర్గే**

న్యూఢిల్లీ,ఏప్రిల్15(శ్రీచక్ర) : పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ల బిల్లు, డీలిమిటేషన్ బిల్లుపై కాంగ్రెస్ సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు తెలిపిన కాంగ్రెస్.. డీలిమిటేషన్ బిల్లును మాత్రం వ్యతిరేకిస్తామని ప్రకటించింది. కాగా, దేశవ్యాప్తంగా నియోజక వర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులకు రంగం సిద్ధమైంది. ఈ రెండు బిల్లులను ఏప్రిల్ 16 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేం దుకు కేంద్రం రెడీ అయింది. ఈ క్రమంలో పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలు, బిల్లులకు మద్దతు ఇవ్వాలా వద్దా అనే అంశంపై చర్చించేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి బుధవారంఢిల్లీలోని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో భేటీ అయ్యింది. దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో కూటమి నేతలు వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లపై అనాడైనా ఇనాడైనా కాంగ్రెస్‌ది ఒకటే స్టాండ్ అని పేర్కొన్నారు. డీలిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న ట్రిక్కులకు వ్యతిరేకమని.. మహిళా రిజర్వేషన్లు అంటూ దొంగ దారిలో డీలిమిటేషన్ అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. డీలిమిటేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని.. పార్లమెంట్‌లో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటేస్తామని కాంగ్రెస్ పార్టీ వైఖరిని తెలియజేశారు. టేషన్‌పై ఇండియా కూటమి పార్టీలు ఏకతాటిపై ఉన్నాయని తెలిపారు.

# సంపాదకీయం

## హైబ్రీడ్ మోడల్ సాధ్యమా....

లోక్‌సభ సీట్ల సంఖ్యను భారీగా పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 850కి పెంచాలని ప్రతిపాదిస్తూ కేంద్రం గురువారం నాడు బిల్లులను ప్రవేశపెట్టనుంది. ఇందులో భాగంగా రాష్ట్రాల నుండి 815 సీట్లు, కేంద్రపాలిత ప్రాంతాల నుండి 35 సీట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు వారాలుగా ఈ విషయంపై రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు సాగుతుండగా, ఎంపీలకు ఈ ముసాయిదా చట్టం ప్రతులను పంపిణీ చేయడంతో ఈ ప్రక్రియ అధికారికంగా ముందడుగు పడింది. రాజ్యాంగంలోని అధికరణ 82 ప్రకారం, ప్రతి జనాభా గణన తర్వాత రాష్ట్రాలకు కేటాయించే లోక్‌సభ సీట్లను జనాభా మార్పులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల విభజన 1971 జనాభా గణన ఆధారంగా జరిగింది. 2001లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం, 2026 తర్వాత జరిగే మొదటి జనాభా గణన వరకు నియోజకవర్గాల సరిహద్దుల మార్పుపై నిషేధం ఉంది. అయితే, తాజా బిల్లులో ఈ నిబంధనను సవరించి, 2011 జనాభా గణన ఆధారంగానే ఈ పునర్విభజన ప్రక్రియను చేపట్టాలని కేంద్రం భావిస్తోంది.మహిళా రిజర్వేషన్ల అమలుతో ఈ డిలిమిటేషన్ ప్రక్రియ ముడిపడి ఉండటం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం, లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33% సీట్లు కేటాయించాల్సి ఉంది. అయితే ఇది జనాభా గణన మరియు డిలిమిటేషన్ తర్వాతే సాధ్యమని ప్రభుత్వం గతంలో పేర్కొంది. తాజా ప్రతిపాదనల ప్రకారం సీట్ల సంఖ్యను 850కి పెంచితే, అందులో సుమారు 270 సీట్లు మహిళలకు రిజర్వ్ అవుతాయి. లోక్‌సభ స్థానాలను దాదాపు 50 శాతం పెంచాలన్న ప్రతిపాదనపై కాంగ్రెస్ పార్టీ స్పందిస్తూ.. ఈ ప్రక్రియ కేవలం అంకగణితంలా కాకుండా రాజకీయంగా అందరికీ సమన్యాయం చేసేలా ఉండాలని కోరింది. ముఖ్యంగా జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, కేవలం జనాభా తక్కువగా ఉందన్న కారణంతో పార్లమెంట్‌లో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోకూడదని సోనియా గాంధీ అభిప్రాయపడ్డారు. ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్నందున, సీట్ల పెంపు వల్ల వారికి అదనపు లబ్ధి చేకూరితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కినట్లు అవుతుందని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించిన ప్రభుత్వం, ఈ మూడు రోజుల ప్రత్యేక వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి లాంటి నేతలు ప్రతిపాదిస్తున్న హైబ్రీడ్ మోడల్, రాష్ట్రాల మధ్య సీట్ల నిష్పత్తి మారకుండా సీట్లు పెంచే వ్యూహాలను కేంద్రం పరిగణనలోకి తీసుకుంటుందో లేదో వేచి చూడాలి. ఏది ఏమైనా, దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చేసే ఈ డిలిమిటేషన్ ప్రక్రియపై ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ స్థానాలను పెంచే ప్రక్రియను వేగవంతం చేస్తున్న తరుణంలో, స్టాలిన్ దీనిపై తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.ముఖ్యమంత్రి స్టాలిన్ తన తాజా వీడియో సందేశంలో కేంద్ర ప్రభుత్వానికి తుది హెచ్చరించారు. కేవలం జనాభా ప్రాతిపదికన డిలిమిటేషన్ చేపడితే, దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది కేవలం బెదిరింపు కాదు.. తమిళనాడు ఎన్నడూ చూడని రీతిలో ఒక మహా ఉద్యమాన్ని చూస్తారు. ప్రతి కుటుంబం వీధిలోకి వస్తుంది, రాష్ట్రం మొత్తం స్తంభిస్తుంది అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. 1950, 60లలో హిందీ వ్యతిరేక ఉద్యమాల సమయంలో డీఎంకే చూపిన ఉధృతిని మరోసారి దేశం చూస్తుందని ఆయన సంకేతాలిచ్చారు.తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి జనాభాను నియంత్రించాయని, ఇప్పుడు జనాభా తక్కువగా ఉందని పార్లమెంట్‌లో సీట్లు తగ్గించడం అంటే అభివృద్ధి చెందిన రాష్ట్రాలను శిక్షించడమేనని స్టాలిన్ వాదిస్తున్నారు. జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇచ్చి, నియంత్రించిన రాష్ట్రాలకు అన్యాయం చేయడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇది సమాఖ్య స్ఫూర్తిపై దాడి అని, దక్షిణాదిని రాజకీయంగా బలహీనపరిచే కుట్రని స్టాలిన్ అంటున్నారు. ఇండియా కూటమిలో కీలక సభ్యుడైన స్టాలిన్, ఈ విషయంలో కూటమి యొక్క గొంతుకగా మారారు. డిలిమిటేషన్ అనేది కేవలం అంకెల గారడీ కాకూడదని, అది రాజకీయ సమానత్వం కల్పించేలా ఉండాలని కూటమి డిమాండ్ చేస్తోంది. ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రీడ్ మోడల్ జనాభాతో పాటు జిఎస్‌డిపిని పరిగణనలోకి తీసుకోవడం పై కూటమిలో చర్చ జరుగుతోంది. రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక, సామాజిక వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకు వెళ్తే తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని కూటమి స్పష్టం చేసింది.మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలంటే డిలిమిటేషన్ తప్పనిసరి అని కేంద్రం చెప్పడాన్ని స్టాలిన్ తప్పుబడుతున్నారు. మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ ఆ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సీట్ల వాటాను తగ్గించే ప్రయత్నాన్ని సహించబోమని ఆయన స్పష్టం చేశారు. మహిళా కోటాను నియోజకవర్గాల పెంపుతో సంబంధం లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన, స్టాలిన్ హెచ్చరికలతో ఈ డిలిమిటేషన్ అంశం కేవలం తమిళనాడుకు పరిమితం కాకుండా మొత్తం దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి సమస్యగా మారుతోంది. ఇప్పటికే కేరళ, కర్ణాటక నేతలతో స్టాలిన్ సంప్రదింపులు జరుపుతున్నారు. కేంద్రం ఏకపక్షంగా ముందడుగు వేస్తే, ఉత్తరాది వర్సెస్ దక్షిణాది అనే భావన దేశ సమగ్రతకు భంగం కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్ల ప్రారంభం

**ప్రజలకు రూ.5కే నాణ్యమైన భోజనం**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**
**పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం**
**పాణ్యం నియోజకవర్గంలో మూడో అన్న క్యాంటీన్ ప్రారంభం**
**పాణ్యం ఎమ్మెల్యే గౌరీ చరితా రెడ్డి**





కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని, ప్రజలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందించడం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. బుధవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండల పరిధిలోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో ప్రజా ఆరోగ్య, పురపాలక సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో రూ. 61.00 లక్షలతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, స్థానిక ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కలసి అన్న క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజలకు భోజనం వడ్డించి, అన్న క్యాంటీన్ లో భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన అన్న క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. ఈ రోజు జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో 11 అన్న క్యాంటీన్లు పనిచేస్తున్నాయన్నారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రజలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఒక్కో భోజనానికి సుమారు రూ.34 లు, టిఫిన్‌కు రూ.22 లు ఖర్చు అవుతుండగా, ప్రభుత్వం ఈ ఖర్చును భరిస్తూ ప్రజలకు కేవలం రూ.5కే అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే పనిచేస్తున్న అన్న క్యాంటీన్లను స్వయంగా సందర్శించి, భోజన నాణ్యత, సేవలపై ప్రజల అభిప్రాయాలను సేకరించినట్లు కలెక్టర్ తెలిపారు. అందరూ సేవలపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. ప్రస్తుత కాలంలో రూ.5కు టీ కూడా దొరకని పరిస్థితుల్లో అన్న క్యాంటీన్ల ద్వారా అన్నం, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి వంటి ఐదు రకాల వంటకాలను అందించడం బాగుందని ప్రజలు స్పందిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణలో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పరంగా కర్నూలు జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అన్న క్యాంటీన్‌లో రోజుకు ఉదయం టిఫిన్‌కు 300 నుండి 400 మంది, మధ్యాహ్నం భోజనానికి 400 నుండి 500 మంది, రాత్రి భోజనానికి సుమారు 500 మంది వరకు ప్రజలు భోజనం చేస్తున్నారని వివరించారు. ఈ రోజు ప్రారంభించిన కొత్త 4 అన్న క్యాంటీన్ల ద్వారా మరింత మందికి ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తోందని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో ఇప్పటికే రెండు అన్న క్యాంటీన్లు పనిచేస్తుండగా, తాజాగా ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్‌తో మొత్తం మూడు క్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజునే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు తొలి సంతకం.చేశారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం కాలంలో అన్న క్యాంటీన్లు మూసివేయబడిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణతో పాటు విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. 2024 ఆగస్టు 15న తొలి దశలో 100 అన్న క్యాంటీన్లు, సెప్టెంబర్ 19న మరో 75 క్యాంటీన్లు ప్రారంభించగా, అనంతరం దశలవారీగా మొత్తం 204 క్యాంటీన్లు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాజాగా ప్రారంభించిన 62 క్యాంటీన్లతో కలిపి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 266 అన్న క్యాంటీన్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 2 లక్షల 10 వేల మంది అన్న క్యాంటీన్లలో భోజనం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 8 కోట్ల 80 లక్షల మందికి భోజనం అందించినట్లు వివరించారు. ప్రతి క్యాంటీన్‌లో సగటున 500 మంది భోజనం చేస్తున్నారని తెలిపారు. నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ అన్న క్యాంటీన్ ఓర్వకల్లు, నందికొట్కూరు ప్రాంతాలకు కేంద్రంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయికి అన్న క్యాంటీన్ సేవలను విస్తరించడం హర్షణీయమని, పేదల ఆకలి తీర్చే దిశగా ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే వెల్లడించారు. పాణ్యం నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ల ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ రమణమూర్తి, మున్సిపల్ ప్రజా ఆరోగ్య విభాగపు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుర్రప్ప యాదవ్, డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఇంజనీర్ నాగ శేషారావు, జనసేన అధ్యక్షులు సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# '100 రోజుల జలధార'తో భూగర్భ జలాల పెంపు

**నంద్యాలలో నీటి కొరత నివారణకు సమగ్ర కార్యాచరణ**
**వాగుల పునరుద్ధరణ, క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతంపై దృష్టి**
**పెన్నా-కృష్ణా బేసిన్ల ఆధారంగా ప్రణాళికలు**
**389 పనులతో నీటి నిర్వహణ యాక్షన్ ప్లాన్ సిద్ధం**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



నంద్యాల, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన '100 రోజుల జలధార' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని 3 నుండి 6 మీటర్ల వరకు పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో '100 రోజుల జలధార' కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్‌ఈ శివశంకర్ రెడ్డి, భూగర్భ జల అధికారి రఘురాం, డ్వామా పీడీ సూర్యనారాయణ, జలదార కార్యక్రమ ప్రత్యేక అధికారి లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, '100 రోజుల జలధార' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాగుల పునరుద్ధరణ, క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతం, స్ట్రీమ్ కనెక్టివిటీ, భాగస్వామ్య భూగర్భ జలాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.××తేమగా లేని పొడి వాతావరణం.. నీటి కొరత సవాళ్లునంద్యాల జిల్లాలో తేమగా లేని పొడి వాతావరణ పరిస్థితులు ఉండటంతో, భూగర్భ జలాలు ప్రధానంగా వర్షాధారంగా ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సాగు కోసం అధికంగా భూగర్భ జలాలపై ఆధారపడటం వల్ల అనేక మండలాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడంతో పాటు కాలానుగుణంగా నీటి కొరత తీవ్రంగా మారుతోందన్నారు×పెన్నా - కృష్ణా బేసిన్ల ప్రాధాన్యం×జిల్లాలో 70 శాతం విస్తీర్ణం పెన్నా బేసిన్ పరిధిలో ఉండగా, మిగిలిన 30 శాతం కృష్ణా బేసిన్‌లో ఉందన్నారు. కుందేరు, గుండ్లకమ్మ వంటి ఉపబేసిన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మొత్తం 46 మైక్రో బేసిన్ల ఆధారంగా సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.×ట్యాంక్ క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతం×జిల్లాలో 330 చెరువుల్లో 27 క్యాస్కేడ్ వ్యవస్థలు ఉండి, అవి 86 చెరువులను అనుసంధానిస్తున్నాయని తెలిపారు. క్యాస్కేడ్ కనెక్టివిటీ, స్ట్రీమ్ కనెక్టివిటీ మెరుగుపరచడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.×389 పనులతో యాక్షన్ ప్లాన్ సిద్ధం×జిల్లాలో నీటి నిర్వహణకు సంబంధించి 389 పనులను గుర్తించి, ఫీడర్ ఛానళ్లు శుభ్రపరచడం, డీ-సిల్టింగ్, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 407 పనుల డేటా సేకరణ జరగగా, 155 పనులను ధృవీకరించి, మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.×క్షేత్రస్థాయిలో సమస్యలు - వెంటనే పరిష్కారం అవసరంకాలువలు గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని, వీటి తొలగింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద జంగిల్ క్లీనింగ్ పనులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.×భూగర్భ జలాల సంక్షోభ మండలాలపై ప్రత్యేక దృష్టిజిల్లాలో 11 మండలాల్లో భూగర్భ జలాల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొంటూ, పాణ్యం, డోన్, బేతంచెర్ల, బనగానపల్లి, సంజామల, కొలిమిగుండ్ల వంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రిడ్జ్ టు వ్యాలీ కాన్సెప్ట్ ద్వారా నీటి నిల్వను పెంచాలని తెలిపారు.×ఫార్మ్ పాండ్స్, చెక్ డ్యామ్ ల వినియోగం×ఇప్పటివరకు 22,221 ఫార్మ్ పాండ్స్, చెక్ డ్యామ్ ల ద్వారా నీటిని నిల్వ చేసినప్పటికీ, ఇంకా నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చెరువుల మొత్తం నిల్వ సామర్థ్యం 5.5 టీఎంసీగా ఉన్నప్పటికీ, దీన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.×టెక్నాలజీ వినియోగం - పారదర్శకతకు ప్రాధాన్యం×పనుల పురోగతిని యాప్ ద్వారా నమోదు చేయడంలో ఉన్న సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, జియో ట్యాగింగ్, రియల్ టైమ్ డేటా అప్డేట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధికారులు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలనలు చేయాలని సూచించారు.×నీటి భద్రతే ప్రధాన లక్ష్యం×జిల్లాలో నీటి వనరుల సమగ్ర వినియోగం, భూగర్భ జలాల రీచార్జ్, వాగుల పునరుద్ధరణ ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.

# ముస్లింల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం ఎన్.రాఘువేంద్ర రెడ్డి

## ని మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రాలయం ముస్లిం సోదరులు



మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) : ముస్లిం ల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ మాధవరం రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా మంత్రాలయం ముస్లిం సోదరులు ఎదురు చూస్తున్న షాదీ ఖానా ను రాఘవేంద్ర రెడ్డి మంజూరు చేయించడం తో బుధవారం మంత్రాలయం ముస్లిం సోదరులు రాఘవేంద్ర రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సోదరుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎలాంటి అభివృద్ధి కావాలంటే అలా అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న షాది ఖానా మంజూరు కావడం ఆనందం గా ఉందన్నారు. షాదీఖాన ముంజూరు చేయించడం లో ఎనలేని కృషి చేసిన మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ మాధవరం రాఘవేంద్ర కుటుంబానికి ధన్యవాదాలు తెలుపుకుంటామని తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర రెడ్డి, మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మెన్ రామకృష్ణ రెడ్డి లను పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వరదరాజు, ముస్లిం మత పెద్దలు గాజుల భాష, ఖాజాహుశేన్ తాత,బేల్దారు మాబ్బాష, ఇమాం ఖాజాబందేనవాజ్, పింగాణి ఖాజా, అందే బాష, షాబువలి, రఫీ, హైమత్ ఖాన్, ఇమాం సాబ్, రఫీ, చాంద్ బాషా, హజరత్, జక్రియ, మహమ్మద్ రఫీ, అండే ఖాజ, రసూల్, అల్లి, మహబూబ్, టిడిపి నాయకులు టైగర్ రఘు, శివ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహా నిర్మాణానికి రూ.20వేలు విరాళం...



మంత్రాలయం, ఏప్రిల్ 15,(శ్రీచక్ర) : మండల కేంద్రమైన నందవరం గ్రామంలో నిర్మించనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బూదురు వైఎస్సార్సీపీ నాయకులు మీనిగి జక్కయ్య రూ. 20 వేల రూపాయలు బుధవారం విరాళంగా అందజేశారు. మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలో తన స్వగృహములో నందవరం అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు ఈ విరాళాన్ని అందజేశారు. సందర్భంగా జక్కయ్య మాట్లాడుతూ, తన శక్తి మేరకు అనాధలకు,దళితులకు పేదవారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు జక్కయ్యకు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ప్రకాశం,వినోద్ కుమార్ సురేష్, చక్రవర్తి,శేఖర్,సుందరరాజు వినోద్, గురురాజు తిప్పరాజు, హుస్సేనీ,తదితరులు పాల్గొన్నారు.

# రికవరీ చేసిన 529 రూ.1 కోటి 10 లక్షల విలువ మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

**జిల్లా పోలీసు కార్యాలయంలో " 4 వ విడత మొబైల్ రికవరీ మేళా "కార్యక్రమం ఇప్పటి వరకు మొత్తం 4 విడతలలో 2,402 మొబైల్స్ రూ. 4 కోట్ల 8 లక్షల విలువ గల ఫోన్లు రికవరీ: కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**









కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్, కర్నూలు పోలీసులు రికవరీ చేసిన 529 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో" మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు కర్నూలు జిల్లా పోలీసులు , సైబర్ ల్యాబ్ పోలీసులు 4 వ విడతలో 529 ( విలువ రూ. 1 కోటి 10 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు బస్సులు, రైళ్ళలలో ప్రయాణాలు చేసేటప్పుడు , రైల్వేస్టేషన్లు, జాతరలు, ఉత్సవాలలో ఇలా పలు చోట్ల మొబైల్స్ ను పొగోట్టుకుంటున్నారన్నారు. వాళ్ళ జేబులో నుండి పడిపోయి ఉండవచ్చు లేదా ఎవరైనా తెలియని వ్యక్తులు దొంగలించి ఉండొచ్చన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర, తెలంగాణ మరియు పలు జిల్లాల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ వచ్చినప్పటి ఇప్పటి వరకు నుండి నాలుగు విడతలలో మొత్తం 2,402 మొబైల్స్ ( రూ. 4 కోట్ల 8 లక్షలు విలువ గల ఫోన్లు) అందజేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో 600 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు. రెండవ విడతలో 604 మొబైల్స్ రూ. 1 కోటి 30 లక్షలు. మూడవ విడతలో 669 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు. నాలవ విడతలో 529 మొబైల్స్ రూ. 1 కోటి 10 లక్షలు.ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు హ్టబిబిజూ:// ఐబీతీనినీనీశ్రీజూనీశ్రీతిఇవ.తిని/ఎనీఎతిశ్రీవబిష్టవటబి వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ ఎఓఇ వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన కర్నూలు పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు.ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. ప్రతి రోజూ ప్రతి పనిలో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు. ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించి , ప్రశంసా పత్రాలు అందజేశారు. సెల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితులు రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ గారికి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మిగనూరు నుండి పెద్దమర్రివీడుకు వెళుతున్నప్పుడు జేబులో నుండి నా మొబైల్ పోయింది. నా ఫోన్ ను కర్ణాటక లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ప్రవేట్ స్కూల్ లో పని చేస్తున్నాను. వాకింగ్ కు వెళ్ళినప్పుడు కోసిగి లో నా మొబైల్ పొగోట్టుకున్నాను. మహరాష్ట్ర లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. వెల్దుర్తి మండలం, యాదర్ల గ్రామం లో వ్యవసాయం పని చేస్తున్నాను. ఉల్చాల గ్రామంలో జాతర జరుగుతున్నప్పుడు మొబైల్ పోయింది. నా మొబైల్ హైదరాబాద్ లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. నేను హెల్త్ డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్నాను. కర్నూలు , రాజ్ విహార్ సెంటర్ లో బస్సు ఎక్కేటప్పుడు మొబైల్ పోయింది. నా మొబైల్ తమిళనాడులో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లాఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు.కర్నూలు రెడ్డి గ్యారేజ్ వద్ద నేను మెకానిక్ పని చేస్తున్నాను. కర్నూలు , నంద్యాల చెక్ పోస్టు వద్ద మొబైల్ పోయింది. మహరాష్ట్రలో మొబైల్ రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. బెంగుళూరు లో సాఫ్ట్ ఫేర్ ఇంజనీరింగ్ జాబ్ చేస్తున్నాను. మార్చి 15 న మా స్వగ్రామం పత్తికొండ, లక్ష్మీనగర్ లో దేవరకు వెళ్ళేటప్పుడు బైక్ పెట్రోల్ ట్యాంకర్ కవర్ లో మొబైల్ పెట్టి ఇంటి పైకి వెళ్ళి తాళం వేసి వచ్చేలోపే మొబైల్ పోయింది. నా మొబైల్ హైదరాబాద్ లో దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీతో పాటు కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు మధుసుధన్ రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సిఐ మస్తాన్ , సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

## ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు



కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని భూమంత్రికిత్వ శాఖ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'వాతావరణ మార్పులు కారణాలు పరిష్కారాలు – ధరిత్రిని సంరక్షించుకోవాడంలో మనవంతు పాత్ర 'అనే అంశంపై సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో నైస్ కంప్యూటర్స్, కె. ఎన్. ఆర్ పాఠశాలలో జరిగిన వ్యాసరచన పోటీల ప్రారంభ కార్యక్రమంలో నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ అడవిలో చెట్లను కొట్టేయడం, వాతావరణ కాలుష్యం, పారిశ్రామిక మరియు ప్లాస్టిక్ వ్యర్థ్యాలు వాతావరణ మార్పులకు ప్రధాన కారణం అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ అధ్యక్షులు లయన్ టి. గోపీనాథ్ మాట్లాడుతూ విపరీతంగా పెరిగిపోయిన వాహనాల నుండి వెలువడే పొగ గ్లోబల్ వార్మింగ్ కు దారితీస్తుందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఉపాధ్యక్షులు కే.డీ.జే బాబు మాట్లాడుతూ వర్షపాతం లోపించడం, వరదలు, తీవ్ర ఎండలు లాంటి ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయని వాతావరణాన్ని రక్షించుకోవాలంటే సహజ వనరులను కాపాడుకోవాలన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ సర్వీస్ ఆక్టివిటీస్ చైర్మన్ లయన్ కేకే దామోదర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ క్లబ్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డిటైర్డ్ తాసిల్దార్ లయన్ తిరుపతి సాయి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను గుర్తించుకో?వాలని, పర్యా?వరణాన్ని పరిరక్షించుకోవాలని, సౌర శక్తి వినియోగం పెరిగేలా అగాన కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. విజేతలకు 22న మధ్యాహ్నం మూడు గంట లకు జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నా మన్నారు.

## తెలుగుదేశం పార్టీ తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల , ఏప్రిల్ 15 (శ్రీచక్ర): తెలుగుదేశం పార్టీకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ ప్రకటించడం, పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణకు ముందు ఒక పెద్ద సందేశం ఇచ్చినట్లయింది. తెలుగుదేశం పార్టీలో భారీ మార్పులో భాగంగా, టీడీపీ తన తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బైరెడ్డి శబరిని అధికారికంగా ప్రకటించారు. × మంత్రి నారా లోకేష్ టీమ్ లోకి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా రాష్ట్ర మంత్రి, నారా లోకేష్ ను ప్రకటించి, నారా లోకేష్ టీం లోకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నియమించడం ప్రత్యేకం. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శిగా నియమిస్తూ టీడీపీ అధిష్టానం బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి కీలక పదవి వరించడంతో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన కార్యదర్శిని ప్రకటించింది. ఎంపీ రామ్ మోహన్ నాయుడు, కిలారు రాజేష్‌లతో పాటు డాక్టర్ బైరెడ్డి శబరిని జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.



## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు.



విజయవాడ, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): తెలుగుదేశం పార్టీ బుధవారం అధికారికంగా ప్రకటించిన పార్టీ పదవుల్లో తనకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాననీ, ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. టీడీపీ బలోపేతం కోసం, ప్రజల సేవ కోసం పూర్తి నిబద్ధతతో, కృషితో ముందుకు సాగుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు


**అకస్మిక తనిఖీలో గైర్హాజరు సిబ్బందిపై చర్యలకు ఆదేశాలు:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



నంద్యాల, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై సమగ్రంగా ఆరా తీసిన కలెక్టర్, సిబ్బంది నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తనిఖీ సమయంలో ఉదయం 10:10 గంటల వరకు ఇద్దరు వైద్యులు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాలేదని గుర్తించారు. అంతేకాకుండా విధులకు హాజరుకాని ముగ్గురు సిబ్బంది తరఫున ఓఖఊూ ద్వారా మూమెంట్ రిజిస్టర్‌లో సంతకాలు చేయడం వెలుగులోకి రావడం తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన కలెక్టర్, సంబంధిత ఐదుగురు సిబ్బందిపై తక్షణవే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ సేవల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఇలాంటి నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల ఆరోగ్యం పరిరక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని, అందువల్ల సేవలలో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు.

# అండర్ ట్రయల్, హిట్ అండ్ రన్ కేసులను సమీక్షించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి





కర్నూలు లీగల్, ఏప్రిల్ 15 (శ్రీ చక్ర ): కర్నూలు జిల్లా కోర్టులోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ అండర్ ట్రయల్ మరియు హిట్ అండ్ రన్ కేసులపై జిల్లా స్థాయి అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి వీడియో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని హిట్ అండ్ రన్ కేసులను త్వరగ పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే హిట్ అండ్ రన్ కేసుల ప్రక్రియకు సంబంధించి జిల్లా స్థాయి కమిటీలతో సమన్వయం చేసుకొని కేసుల క్లెయిమ్స్ వేగవంతము కోసం రెవిన్యూ, పోలీస్, బీమా కంపెనీలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు లేదా వారిపై ఆధారపడ్డ వారికి అర్హత ప్రకారం పరిహారం చెల్లింపు జరిగేలా చూడాలన్నారు. చిన్న నేరాలు చేసి ఎక్కువ కాలం జైల్లో ఉన్న లేదా పేదరికంతో బెయిల్ పొందలేని నిందితులను విడుదల చేయడానికి మరియు మహిళలు, ఆరోగ్యంతో ఉన్న నిందితుల కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి, కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా స్థాయిరెవెన్యూ, రవాణా శాఖ అధికారులు, డిటి ఆర్ బి అధికారులు, డిఎం అండ్ హెచ్ఓ అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ శివ రామ చంద్ర రావు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించండి

**మెరుగైన సేవలు అందించి, ప్రజల నుండి సానుకూల స్పందన శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టండి ప్రభుత్వ వక్ఫ్, ఎండోమెంట్ భూముల సంరక్షణపై కట్టుదిట్టమైన చర్యలు:జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి**



కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో పీజీఆర్ఎస్, రెవెన్యూ జనరేషన్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను చూడాలని క రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీ పై వెంటనే స్పందించి నాణ్యత కలిగిన పరిష్కారం చూపించి ప్రజలలో విశ్వాసా న్ని పెంచాలన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ప్రజలకు పారదర్శకంగా మెరుగైన సేవలు అందించి ప్రజల నుండి సానుకూల స్పందన శాతాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా సాధించిన ఆదాయ వృద్ధిని అభినందిస్తూ, 104 శాతం ఆదాయం సాధించడం ప్రశంసనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే కోడుమూరు, కల్లూరు, కర్నూలు మండలాల్లో ఆదాయం తక్కువగా ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఆదాయం పెంపు దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులకు సూచించారు. అదే విధంగా వక్ఫ్ బోర్డు భూములు, ఎండోమెంట్ భూములు, ప్రభుత్వ భూముల సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. భూముల ఆక్రమణలను నిరోధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులందరిలో గాఖీూ (సబ్ రిజిస్ట్రార్) కర్నూలు పనితీరు బాగోలేదని, క ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం లేదని, లాగిన్ లో వచ్చిన అర్జీలను క్రమం తప్పకుండా చూడడం లేదన్నారు. ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఉండటం చాలా ముఖ్యమని, ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకూడదని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను హెచ్చరించారు ..సమావేశంలో జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ అధికారి బజారి, సబ్ రిజిస్ట్రార్లు, పాల్గొన్నారు.

# శంకర్ మారుతి లైటింగ్ అండ్ సప్లై కంపెనీ గోదాంలోభారీ అగ్ని ప్రమాదం

**రామచంద్రపురం పట్టణం పరిధిలో ఘటన సుమారు కోటి రూపాయలు ఆస్తి నష్టంఅగ్నికి ఆహుతైన ఫర్నిచర్, పలు విద్యుత్ పరికరాలు.**






రామచంద్రపురం, ఏప్రిల్ 15( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణం పరిధిలో శంకర్ మారుతి లైటింగ్ అండ్ సప్లై కంపెనీ గోదాంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుని సుమారు కోటి రూపాయలు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని రెవెన్యూ అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు బుధవారం తెల్లవారు జామున ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక దళ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.విద్యుత్ లైటింగ్ డెకరేషన్ సామాగ్రి ఉన్న గుడౌన్ లో మంటలు చెలరేగడంతో లైటింగ్ సామాగ్రి అగ్నికి ఆహుతై పూర్తిగా కాలి బూడిద ఐయ్యింది తెల్లవారుజామున జరిగిన ఈఘటనకు సంబంధించి కారణం అయితే అధికారులు స్పష్టంగా చెప్పలేక పోతున్నారు.అయితే షార్ట్ సూర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయా లేదా ఏదైనా ఇతరత్రా కారణాల కారణంగా ప్రమాదం జరిగిందా తెలియాల్సి ఉంది. ప్రమాదంలో కూలర్లు, ఫ్యాన్లు, లైటింగ్ సామాగ్రి, తదితర విద్యుత్ పరికరాలు కాలి బూడిదఅయ్యాయి. మండపేట రామచంద్రపురం అగ్నిమాపక అధికారులు ఈమంటలను అదుపులోకి తెచ్చారు అప్పటికే చాలావరకు గోదాంలో సామాగ్రి అగ్నికి ఆహుతి అయింది. స్థానిక విఆర్ఓ రాజు, ఇన్చార్జి రెవిన్ ఇన్స్పెక్టర్ హరి, సంఘటన స్థలానికి చేరుకుని పోలీస్ స్టేషన్ సమీక్షించి ఆస్తి నష్టాన్ని సుమారు కోటి రూపాయలు అంచనా వేసినట్లుగా రామచంద్రపురం తహసిల్దార్ మృత్యుంజయరావు తెలిపారు.అగ్నిమాపక దళ వారోత్సవాల్లోనే భారీ అగ్నిప్రమాదం. పట్టణంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అగ్నిమాపక దళ సిబ్బంది అధికారులు గత రెండు రోజుల నుండి సినిమా హాల్లు, పెట్రోల్ బంకులు, ఎంపోరియం, షాపులు సూపర్ బజార్లు, తదితరచోట్ల ఆయా యాజమాన్యాలకు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవగాహన సూచనలు తెలియజేస్తున్నారు.ప్రస్తుతం పట్టణంలో అగ్నిమాపక దళ వారోత్సవాలు జరుగుతున్న ఈతరుణంలో ఈ భారీ అగ్నిప్రమాదం పట్టణ పరిధిలోనే జరగటం దురదృష్టకరం.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సుభాష్:

**నూతన అగ్నిమాపకదళ వాహనం ప్రారంభం**




రామచంద్రపురం, ఏప్రిల్ 15( శ్రీచక్ర) అగ్ని ప్రమాదాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి సకాలంలో సంఘటన స్థలానికి చేరుకుని ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా చూడాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అగ్నిమాపక దళ అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం రామచంద్రపురం పట్టణంలోఅగ్ని ప్రమాదాల సమయంలో రక్షణ కోసం రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ ఫైర్ టెండర్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నూతన వాహనం ఎక్కి ప్రయాణించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణలో ఫైర్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో ఈ ఆధునిక ఫైర్ టెండర్ వాహనం ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంచడం ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కొత్త వాహనంలో ద్వారా 105 గ్రామాలకు అగ్నిమావక వాహన సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ వాహనంలో అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. హై ప్రెజర్ పంపు, 360 డిగ్రీస్ మానిటర్, హైడ్రాలిక్ టూల్స్ వంటి ఆధునిక సదుపాయాలతో పాటు, హోసులు, లాడర్లు, కట్టర్లు, డ్రిల్ మెషీన్లు వంటి అత్యవసర సామగ్రి అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.అదేవిధంగా షార్ట్ సర్క్యూట్లు, గ్యాస్ లీకేజీలు, ఫ్యాక్టరీ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు వంటి వివిధ అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఈ వాహనంసహాయపడుతుందని తెలిపారు.ప్రజలు అగ్నిప్రమాదాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలక్ట్రిక్ లైన్లు, గ్యాస్ సిలిండర్లు, పెట్రోలు పదార్థాలు, స్టౌలు, వెల్డింగ్ పనులు, పటాకులు వంటి అంశాల్లో జాగ్రత్తలు పాటించాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎన్ పార్థసారథి, రామచంద్రపురం అగ్నిమాపక అధికారి కె వెంకటరెడ్డి, ముమ్మిడివరం ఫైర్ అధికారి ఎస్ నాగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

**జీవో ఎం.ఎస్ నెం. 43 విడుదల**

**పౌరసంబంధాల సమాచార శాఖ సంచాలకులు కేఎస్. విశ్వనాథన్**

కర్నూలు, ఏప్రిల్ 15 (శ్రీచక్ర): వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2026?27 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జీవో యం.యస్ నెం: 43 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/- www.cfms.ap.gov.in వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు.ఊవజీట నీట ంఇఇనీబీనిబి: 8342-00-120-01-03-001-001, ఆఆూ అనీటవ: 2703 0802 003ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు తమ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, ఫొటోలు, ఏఖఉ ఫార్మాట్ లో సంబంధిత జిరాక్స్ కాపీలను, విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు అయితే సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలిపారు.వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ.2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ.1,250, ప్రభుత్వం తన వాటా రూ.1,250 చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు.

## ఇంటర్లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలతో మోడరన్ విజయభేరి



రామచంద్రపురం, ఏప్రిల్ 15( శ్రీచక్ర)బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సరికొత్త టౌన్ రికార్డ్స్ సృష్టించినట్లు మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ సెకండ్ ఇయర్ ఎంపీసీ నందు పి.వి.వి.ఎస్.ఎస్. ఎస్. సంజన 990,ఎ.మనోజ్ 989,జి. పూజిత 989,తో పాటు సీనియర్ ఎంపీసీలో 980 మార్కులుపైబడి 15మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అలాగే సీనియర్ బైపీసీ నందు కె. గీతాశ్రీ 987,ఎ. ఎస్. ఎస్. ఆర్. ప్రసన్న 987 మార్కులు సాధించగా సీనియర్ బైపీసీ నందు 980 మార్కులు పైబడి ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అలాగే సీనియర్ సీఈసీ నందు ఎం. కామేశ్వరి 974,టి. భువనేశ్వరి 968 సాధించగా 900 పైబడి ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అలాగే జూనియర్ ఎంపీసీ నందు ఎస్. దీలీప్ శ్రీ వీరవెంకట్ 466,పి. ప్రశాంతి సౌజన్య 465,ఎ.అనిత 465 మార్కులు సాధించగా,జూనియర్ ఎంపీసీ నందు 460 పైబడి 20 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. అలాగే జూనియర్ బైపీసీ నందు కె.వెంకట శ్రీ నిఖిత 444 , ఎన్ సుధ 443 సాధించగా 400 పైబడి 20 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే జూనియర్ సిఈసీ నందు జె.సీతారత్నం 480, బి రేణుక 478 మార్కులు సాధించగా 450 మార్కులు పైబడి 7 గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు.అలాగే జూనియర్ ఎంఈసీ నందు ఎ.దుర్గారావు 472 మార్కులు సాధించినట్లు రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక పోటీ పరీక్షలైన జేఈఈ, ఈఏపీ సెట్,నీట్ పరీక్షలతో పాటు ఐపీఈ మార్కులకు కూడా తమ కాలేజీ నందు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించేలా బోధన చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ అత్యుత్తమ మార్కుల పరంపర తమ మోడరన్ జూనియర్ కాలేజీలో ప్రతి విద్యాసంవత్సరం కొనసాగటం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు,ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్ తో పాటు జూనియర్ కాలేజీ స్టాఫ్ అభినందించారు

## ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

మార్కాపురం ఏప్రిల్ 15 (శ్రీ చక్ర)మార్కాపురం.స్థానిక ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ సంస్థలైన టాటా ఎలక్ట్రానిక్స్, లాజిక్ వైల్ కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టాటా ఎలక్ట్రానిక్స్ నుండి ఎన్. రామకృష్ణ (సి.పి టాలెంట్ ఆక్విజిషన్ హెడ్, ఆంధ్రప్రదేశ్), లాజిక్ వైల్ కంపెనీ ఫౌండర్ అండ్ సీఈఓ కె.వి. శ్రీనివాస్ హాజరై విద్యార్థులతో పరస్పర చర్యలు నిర్వహించారు.ఈ క్యాంపస్ డ్రైవ్ ద్వారా మొత్తం 18 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమా రెడ్డి , డైరెక్టర్ డా. పి. శంకర్ బాబు , ప్రిన్సిపాల్ డా. చి. శ్రీధర్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. బాల సుబ్బన్న , అకాడమిక్ అడ్మినిస్ట్రేషన్ డీన్ పి. శివకుమార్ , అకాడమిక్ డీన్ డా. పి. చంద్రరేఖ విద్యార్థులను అభినందించారు.



## మొదటి ఇంటర్లో సత్తా చాటిన సెయింట్ ఏన్ గ్లోరియా కాలేజి విద్యార్థులు..

**హాజరైన 68 మంది విద్యార్థులు విజేతలే**

**నూటికి నూరు శాతం ఫలితాలు**

**పట్టణంలో ప్రత్యేకతను చాటుకున్న జూనియర్ కాలేజీ**




రామచంద్రపురం, ఏప్రిల్ 15( శ్రీచక్ర)బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలో గలసెయింట్ ఏన్ గ్లోరియా జూనియర్ కాలేజ్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి తమ సత్తా చాటుకున్నారు.ఆంధ్ర ప్రదేశ్ విద్యారంగంలో 77 శాతం ఫలితాలు సాధించినా ఇక్కడ రామచంద్రపురం పట్టణంలో సెయింట్ ఏన్ గ్లోరియా జూనియర్ కాలేజీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే కాలేజీ విద్యార్థుల ప్రతిభను కనబరిచి నూటికి నూరు శాతం ఫలితాలను దక్కించుకున్నారు. బైపీసీ, ఎంపీసీ,మొదటి సంవత్సరంలో మొత్తం 68 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా నూరు శాతం ఫలితాలు సాధించి సంచలనం సృష్టించిన ఏకైక విద్యా సంస్థగా చెప్పవచ్చు.కాగా కాలేజీలోబైపిసి గ్రూపులో పిల్లి హర్ష భూరి కుమార్ 455 మార్కులకు గాను 451 , అలాగే తాతపూడి దృషిత అమూల్య ,455 మార్కులు కి 450 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు . అలాగే ఎంపీసీ గ్రూపులో దెయ్యాల భార్గవి బిందుశ్రీ , ద్వారంపూడి అభిరామ రెడ్డి లు 470 మార్కులకు గాను 465, మార్కులు సాధించి ఔరా అనిపించారు. సాధారణంగా కాలేజీ స్థాయిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం అంత ఈజీ కాదు కాని రామచంద్రపురం పట్టణంలో సెయింట్ ఏన్ గ్లోరియా జూనియర్ కాలేజీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే విద్యాపరంగా ఉత్తమమైన ఫలితాలతో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని చెప్పవచ్చు .ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు విద్యార్థిని, విద్యార్థులకు కాలేజ్ స్టేఫ్ కి, యాజమాన్య తరుపున ఈసంధర్భంగా కృతజ్ఞత తెలియ జేసారు.

## జడ్ పి హెచ్ హై స్కూల్.నైట్ వాచ్మెన్ ని విధులనుండి తొలగించండి డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్

మార్కాపురం ఏప్రిల్ 15 (శ్రీ చక్ర)మార్కాపురం తర్లుపాడు మండలం జడ్పీహెచ్ స్కూల్ నైట్ వాచ్మెన్ తన విధులకు దూరంగా ఉంటూ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం సక్రమంగా విధులు నిర్వహించకుండా వేరే తన వ్యక్తిగత పనులకు వెళ్లడం వల్ల గతంలో కూడా ఇతనిపై అనేక సార్లు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేయడం. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మరియు సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సర్వీస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి తుమ్మలచెరువు జడ్పీహెచ్ స్కూల్ నైట్ వాచ్మెన్ అతడు విధులకు వెళ్లకుండా వేరే పనుల్లో నిమగ్నం అవడం వల్ల గ్రామ ప్రజలు మరియు విద్యా కమిటీ సభ్యులు పేర్కొనగా తుమ్మలచెరువు జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల వారికి వినతి పత్రాన్ని అందజేయడం. మరియు ఈ విషయంపై తర్లుపాడు మండల విద్యాశాఖ అధికారులకు మరియు మార్కాపురం జిల్లా స్థాయి విద్యా అధికారులకు దీని గురించి పేర్కొనడం జరిగింది. వారు నైట్ వాచ్మెన్ పై తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ తుమ్మల చెరువు జడ్పీహెచ్ స్కూల్ కి సంబంధించి 20 నుంచి 30 లక్షల స్కూల్ సంపద ఉంది అలాగే విలువైనటువంటి విద్యార్థుల రికార్డులు ఉండటం వల్ల తన విధులు సక్రమంగా నిర్వహించనందున తన విధులకు దూరంగా ఉంటున్న నైట్ వాచ్మెన్ ని తొలగించి వేరే నైట్ వాచ్మెన్ ని నియమించాల్సిందిగా కోరారు. దీనికి సంబంధించి సరైనటువంటి ఆధారాలు మరియు విద్యా కమిటీ కి సంబంధించినటువంటి వ్యక్తుల సంతకాలు మరియు గ్రామస్తుల సంతకాలు ఆ డాక్యుమెంట్లతో జతపరచి ఇవ్వడం జరిగింది. అన్నారు

## గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక...,

**రాష్ట్ర సీఎం చంద్రబాబు,లోకేష్ బాబు లకు శుభాకాంక్షలు తెలిపిన బందిల.రఘురామ్**



కోట : ఏప్రిల్ 15 (శ్రీ చక్ర): గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు టీడీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టడం సంతోషదాయకంగా ఉందని చెందోడు పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు బందిల రఘురామ్ తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ఈ సందర్భంగా బందిల.రఘురామ్ మీడియా తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సునీల్ కుమార్ గారికి పదవి ఇచ్చిన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువు చేశారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.నిజమైన ప్రజా నాయకుడికి ప్రజాసేవకాడికి దక్కిన గౌరవంగా గూడూరు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం గూడూరు నియోజకవర్గ ప్రజలతోనే ఉంటూ ప్రజా క్షేమమే ద్వేయంగా పనిచేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన వ్యక్తి సునీల్ కుమార్ అని కొనియాడారు.ఇలాంటి పదవులు భవిష్యత్తు లో మరెన్నో రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీల్ కుమార్ ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా. లోకేష్ బాబు లకు,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్,తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి లకు కృతజ్ఞతలు అని తెలిపారు.

## గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం సంతోష దాయకం..,

**టీడీపీ పార్టీ కోసం కష్టపడ్డవారికి ఉన్నతమైన పదవి కట్టబెట్టడం**

**చంద్రబాబు,లోకేష్ బాబు లకు ధన్యవాదాలు తెలిపిన చాపల. శ్రీనివాసులు..,**





కోట : ఏప్రిల్ 15 (శ్రీ చక్ర): గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు టీడీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని కట్టబెట్టడం సంతోషదాయకం గా ఉందని చిట్టేడు సొసైటీ చైర్మన్ చాపల.శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా ఈ సందర్భంగా చాపల.శ్రీనివాసులు మీడియా తో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ గూడూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సునీల్ కుమార్ కి పదవి ఇచ్చిన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, కష్టపడి పనిచేసే వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని మరోసారి రుజువు చేశారు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్న గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ గారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు.నిజమైన ప్రజా నాయకుడికి ప్రజాసేవకాడికి దక్కిన గౌరవంగా గూడూరు నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నారని ఆయన తెలిపారు. నిత్యం గూడూరు నియోజకవర్గ ప్రజలతోనే ఉంటూ ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొందిన వ్యక్తి సునీల్ కుమార్ అని కొనియాడారు.ఇలాంటి పదవులు భవిష్యత్తు లో మరెన్నో రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సునీల్ కుమార్ ను ఎంపిక చేసినందుకు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా. లోకేష్ బాబు లకు,రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్,తిరుపతి జిల్లా అధ్యక్షురాలు పనబాక లక్ష్మి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## నివాళి కార్యక్రమం



వరదయ్యపాలెం ఏప్రిల్ 15(శ్రీ చక్ర) మాజీ సర్పంచ్, సీనియర్ టీడీపీ నాయకుడు, ప్రజా సేవకుడు, వరదయ్యపాలెం గ్రామ పెద్ద పన్నెం బాలసుందరం,కి ఎమ్మెల్యే కోనేటి అదిమూలం నివాళులు అర్పించరు .ఈ రోజు,వరదయ్యపాలెంస్థానిక కూటమి నాయకులు, ఎమ్మెల్యే అభిమానులు మరియు గ్రామ ప్రజలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, పెద్దాయన పన్నెం. బాలసుందరం కు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెం మండలంలో సీనియర్ టిడిపి నాయకుడు బాల సుందరం ప్రజల మధ్య నిబద్ధత గల నాయకుడు అందరినీ చేరదీసి సహకరించిన నాయకుడు అనుభవం టీడీపీ సీనియర్ నాయకులు బాలసుందర్ మన ఎదుట లేకపోవడం చాలా బాధాకరం.టిడిపికి ఓటు వేపించి కార్యకర్తలను క్రమంలో నడిపిస్తూ అన్ని విధాల పార్టీకి సహకరించిన మహానుభావుడు చాలామందికి అన్నం పెట్టిన చెయ్యి బాల సుందరం ఆయన ఎంతో గొప్ప వ్యక్తి వారు గురించి ఎన్ని వివరించిన తీరని మాటలు ఎప్పుడు ఎల్లప్పుడూ ప్రజలు మధ్యలోనే ఉంటూ ప్రజలకు,రైతులకు అండగా నిలబడిన నాయకుడు ప్రజల అభిమాని బాలసుందరం మంచి మంచి చేయాలంటే ఆయన తర్వాతే ఎవరైనా అని వివరిస్తూ ఎమ్మెల్యే ఆయన గురించి గొప్పగా పొగిడారు..



# రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక!

**క్రీడాకారులు, క్రీడారంగ నిపుణుల అభిప్రాయాలను సేకరిస్తాం**

**స్పోర్ట్స్ హబ్ గా రాయలసీమ హామీకి కట్టుబడి ఉన్నాం**

**జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారుల భేటీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్**



తిరుపతి, ఏప్రిల్ 15(శ్రీచక్ర): రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై తిరుపతి స్పోర్ట్స్ స్టేడియంలో జాతీయ,అంతర్జాతీయస్థాయి క్రీడాకారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 3,132 కి.మీల మేర యువగళం పాదయాత్ర చేపట్టినపుడు యువత ఆశలు, ఆకాంక్షలు తెలిశాయన్నారు.రాయలసీమను స్పోర్ట్స్ హబ్ గా చేస్తానని ఇచ్చిన హామీ త్వరలో కార్యరూపం దాల్చుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఏం చేయాలనే విషయమై గతంలో భారత మహిళా క్రికెట్ జట్టుతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421మందికి పైగా ఉద్యోగాలు సాధించారని తెలిపారు. స్పోర్ట్స్ కోటా నుంచి వచ్చిన ఉపాధ్యాయుల ప్రతిభను క్రీడారంగ అభివృద్ధికి ఉపయోగించుకుంటామన్నారు.చంద్రబాబు హయాంలోనే హైదరాబాద్ లో స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటైందన్నారు. ఇక్కడ నుంచే జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులు వచ్చారని తెలిపారు. 90రోజుల యాక్షన్ ప్లాన్ లో రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి వరల్డ్ క్లాస్ బెస్ట్ మెకానిజం తయారుచేద్దామని పిలుపునిచ్చారు. అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలియజేశారు. తిరుపతిలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో శాప్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన క్రికెట్ మైదానం చాలా బాగుందని, దీని నిర్వహణకు కార్పొరేట్ కంపెనీల సహకారం తీసుకుంటామని తెలిపారు. ఎన్నో సమస్యలు ఎదుర్కొని తమ ప్రతిభతో రాణిస్తోన్న జ్యోతి యర్రాజీ, శ్రీచరణి వంటి మహిళా క్రీడాకారిణులకు చేయూత నందిస్తామని తెలిపారు. ఫిట్నెస్ మెరుగుపరిచే చర్యలు చేపడతాంరాష్ట్రంలోని బాలలకు ఫిట్ నెస్ లేకపోవడం క్రీడల్లో వెనుకబాటుకు ప్రధాన కారణంగా గుర్తించామన్నారు. దీనిని అధిగమించేందుకు ప్రభుత్వ చర్యలతోపాటు తల్లిదండ్రుల సహకారం అవసరం అన్నారు. వ్యక్తిగతంగా కాకుండా వ్యవస్థీకృతంగా క్రీడాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. విశాఖ, విజయవాడ, తిరుపతి గ్రోత్ కారిడార్ల పరిధిలో క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారుచేస్తున్నామని వెల్లడించారు. క్రీడాకారులకు ఉద్యోగాల భర్తీలో న్యాయం జరిగేలా పారదర్శకత పాటిస్తున్నామన్నారు.క్రీడాకారులు అభిప్రాయాలన్నింటినీ డాక్యుమెంటేషన్ చేసి, 90రోజుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధంచేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ భేటీలో అంతర్జాతీయ మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీరాజ్, షట్లర్ పివి సింధు, అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లీశ్వరి, అథ్లెట్ యర్రాజీ జ్యోతి, బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ నమ్మాళ్వార్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (బ్లైండ్ క్రికెట్), పంగి కరుణ కుమారి (బ్లైండ్ క్రికెట్), ముసునూరి రోహిత్ లలిత్ బాబు (చెస్), షేక్ అర్షద్ (పారా సైక్లింగ్), కిల్లాక లలిత (పారా అథ్లెటిక్స్), తమిరి సూర్య చరిష్మ (బ్యాడ్మింటన్), తిరుమూరి గణేష్ మణిరత్నం (ఆర్చరీ), దండు పూజ (బ్యాడ్మిం టన్), పి.శివారెడ్డి (ఖోఖో), ఇ. రజని (హాకీ), నవ్య కందేరి (బ్యాడ్మింటన్), కె.ద్వారకనాథ్ రెడ్డి (బాస్కెట్ బాల్), శాప్ చైర్మన్ అనిమిని పాల్గొన్నారు.

# ఎంవీ రావు ఫౌండేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దార్ కే.జయ జయ రావు...,

**ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ పురస్కారాలు..,**

**జానపద కళలకు నిలయంగా ఎం.వి.రావు. ఫౌండేషన్**

**జానపద కళాకారుల నృత్యాలతో దద్దరిల్లిన ఎం.వి.రావు ఫౌండేషన్ కార్యాలయం..,**





కోట: ఏప్రిల్ 15 (శ్రీ చక్ర):కోట మండలం చెందోడు గ్రామంలో బుధవారం విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు మరియు శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎం.వీ. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏమి రావు ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కోట తాసిల్దార్ జయ జయ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, రెండు రాష్ట్రాల నుంచి 40 మంది కళాకారులను, సినీ సినిమా కళాకారులు, జానపద కళాకారులు, ఉపాధ్యాయులు, అధికారులను చెందోడు గ్రామంలో ని ఎంవి రావు ఫౌండేషన్ కార్యాలయంలో అత్యంత వైభవంగా సన్మానించారు.ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేశారు.తదుపరి స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజలన చేసి వారికి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం తహసిల్దార్ జయ జయ రావుకు ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ ఉత్తమ అధికారి పురస్కారం ఘనంగా నిర్వహించారు. అనంతరం క్లాసికల్ డాన్సర్లు మంచి నృత్యలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జయ జయ రావు మాట్లాడుతూ అనునిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికంగానూ, సామాజిక సేవలోనూ, ప్రస్తుతం జానపద కళలను కూడా కళాకారులను కూడా గుర్తించి వారిచే పోగ్రాములు నిర్వహించడం ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణకు దక్కిందన్నారు.

# రైతులు పట్టు సాగుపై ఆసక్తి చూపాలి జిల్లా కలెక్టర్ విజయ సునీత






మార్కాపురం ఏప్రిల్ 15 ( శ్రీ చక్ర)మార్కాపురం పట్టు సాగుపై రైతుల ఆసక్తి చూపాలి.జిల్లా కలెక్టర్ విజయ సునీత.... రైతులు సాధారణ పంటలతో పాటు ఆదాయాన్నిచ్చే పట్టు సాగు పై ఆసక్తిని పెంచుకొని ఆ దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. బుధవారం మార్కాపురం లోని పట్టు పరిశ్రమ కార్యాలయంలో బై వోల్టిన్ పట్టు పరిశ్రమ సాగుపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పంట సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సబ్సిడీ ఇస్తున్నాయని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్సీ ఎస్టీలకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీ కల్పిస్తున్న విషయాన్ని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 480 మంది రైతులు 1200 ఎకరాల్లో ఈ పట్టు పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మల్బరీ సాగు గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రైతులు సైతం ఇతర ప్రాంతాల్లో సాగు చేస్తున్న పద్ధతులు తెలుసుకొని ఆ దిశగా ఈ పంట సాగుకు సన్నద్ధం అవ్వాలన్నారు. సాధారణ పంటల కంటే ఈ పంటలో ఎక్కువ ఆదాయం వస్తుందని తెలిపారు. అధికారుల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. ఎక్కువమంది రైతులను ఈ పంట సాగులోకి తీసుకువచ్చేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం సబ్సిడీపై వచ్చిన వివిధ రకాల యంత్ర పరికరాలను రైతులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి పి. సుజయ్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ అరుణకుమారి, సైంటిస్ట్ ఇబ్రహీం భాష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా వెలిగొండ పనులు.. త్వరలో ప్రాజెక్టు పూర్తి.బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి రామచంద్రారెడ్డి.

మార్కాపురం ఏప్రిల్ 15 (శ్రీ చక్ర)మార్కాపురం..ఉమ్మడి ప్రకాశం జిల్లా తో పాటు నెల్లూరు, కడప జిల్లాలకు వరప్రదాయని అయిన శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం శరవేగంగా పూర్తి చేయడానికి కట్టుబడి ఉందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు ప్రతి రెండు నెలలకోసారి వెలిగొండ ప్రాజెక్టు టన్నెళ్లను సందర్శిస్తూ, పనులు జరుగుతున్న తీరును సమీక్షిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ప్రాజెక్టును సందర్శించి, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని, అందులో భాగంగానే మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడం, అలాగే వెలిగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమని అన్నారు.ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన ఆర్ ఒ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) ప్యాకేజీని కూటమి ప్రభుత్వం త్వరలో ప్రకటించే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, తాగునీటి సమస్య కూడా పూర్తిగా తొలగిపోతుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా 4.32 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, తద్వారా పంటల ఉత్పత్తి పెరిగి, రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



## అగ్నిమాపక .వారోత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమం



మార్కాపురం ఏప్రిల్ 15 (శ్రీ చక్ర)మార్కాపురం లోని జగదీశ్వరి థియేటర్ నందు, సిఎంఆర్ షాపింగ్ మాల్ నందు, రాయవరం గ్రామం నందు అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా మార్కాపురం రైల్వే స్టేషన్, మార్కాపురం ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి, అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్త చర్యలు పాటించాలి మరియు అనుకోకుండా ఏదైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆ ప్రమాదం నుండి ఏ విధంగా తమ ప్రాణ ఆస్తి నష్టాలను కాపాడుకోవాలో వారికి వివరించడం జరిగింది. పాంప్లెట్స్ ను అందరికీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జాగ్రత్త చర్యలు గల పోస్టర్స్ ను ఆ యొక్క ప్రదేశములలో అందరికీ కనబడే విధంగా అక్కడ అతికించడం జరిగింది.

# చంద్రబాబు అత్యంత దుర్మార్గులు, నీచుడు అని ఎన్టీఆర్ చెప్పారు

తిరుపతి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీడియా చీఫ్ పూడి శ్రీవారి అరెస్ట్ ను టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఛీప్ పిఆర్ఓ పూడి శ్రీహరి అక్రమంగా అరెస్టు చేసి కుప్పం తీసుకెళుతున్నారు. .సాక్ష్యత్తు ఛీప్ పిఆర్ఓ అరెస్టు చేసామని చంకలు గుద్దుకొంటున్నారు చంద్రబాబు. చంద్రబాబు అత్యంత దుర్మార్గులు, నీచుడు అని ఎన్టీఆర్ చెప్పారు ...దగ్గుబాటి కూడా తన పుస్తకం లో చంద్రబాబు బాబు గురించి నీచంగా రాసారు ...చంద్రబాబు వాడుకోని వదిలేసే వ్యక్తి, వెన్నుపోటు దారుడని అన్నారు..నాదెండ్ల భాస్కర్ కూడా చంద్రబాబు రైల్వే స్టేషను లో జోబులు కొట్టేవాడని చెప్పారుపింగళి దశరథరామ్ హత్య వెనుక చంద్రబాబు హస్తం ఉంది ...చంద్రబాబు జీవితం అంత నేరాలు గోరాలే అని అయన అన్నారు. ...పూడి శ్రీహరి అరెస్ట్ ప్రజాస్వామ్య విలువలకు తీలోదకాలు ఇవ్వడమే. .1974 డిసెంబరు8 తేది బెనిపిట్ షో వేసాము .. ను పెడితే పెట్రోల్ అమ్ముకున్న వ్యక్తి చంద్రబాబు. .నారామల్లి శివప్రసాద్, చంద్రబాబు క్లాస్ మెట్స్ ..ఓ నాటకంలో హీరో వేసం కోసం చనిక్కాయలు దొంగలించి టీచర్ లంచంగా ఇచ్చి హీరోవేసం కొట్టేసాడు చంద్రబాబు . అక్రమంగా అరెస్టలుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భయపడే ప్రసక్తి లేదు .


# తాటి ముంజలు తింటే భలే ఆరోగ్య ప్రయోజనాలు.. అసలే వదిలిపెట్టరు!



సమ్మర్ సీజన్లో దొరికే తాటి ముంజల వలన బోలెడు ఉపయోగాలు ఉంటాయి. తాటి ముంజలు చూడటానికి జెల్లీలా, మృదువుగా ఉంటాయి. ఏప్రిల్ నెల నుండి మొదలుకొని మే నెల చివరి వరకు తాటి ముంజలు మనకు పుష్కలంగా దొరుకుతాయి . ఎలాంటి కల్తీలేని పకృతి వరప్రసాదాయిని ఏదైనా ఉంది అంటే అది తాటి ముంజలే. తాటి ముంజలు తినడం వలన మీ కడుపు త్వరగా చల్లబడుతుందితాటి ముంజలలో మన శరీరానికి కావాల్సిన బోలెడు పోషకాలు ఉంటాయి. ఎండాకాలంలో చెమటతో త్వరగా డిహైడ్రేషన్ అయ్యేవారికి తాటి ముంజలు శరీరం హైడ్రేట్ అయ్యేలా చేస్తాయి. వర్క్ రీత్యా ఎక్కువగా బయట గడిపేవారు రోజుకు బాడీకి సరిపోయేంత మంచి నీరు తాగకపోవడం వలన కిడ్నీలలో రాళ్ళు ఏర్పడతాయి. ఈ సమస్య ఉన్నవాళ్ళకు కూడా తాటి ముంజలు దివ్యౌషధం. తాటి ముంజలతో బరువుకు చెక్కడుపులో మంట, మూత్ర విసర్జన సమయంలో పొత్తికడుపులో భరించలేని నొప్పితో బాద పడేవారు క్రమం తప్పకుండా ఒక పదిహేను రోజులు పాటు లేత ముంజలను తినాలి. ఇక తాటి ముంజలలో శరీరానికి కావాల్సిన ఏ, బీ, సి విటమిన్లు, ఐరన్, జింక్, ఫాస్పరస్, పొటాషియంవంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజలు మన శరీర బరువు తగ్గటానికి ఎంతగానో దోహదం చేస్తాయి.తాటి ముంజలతో శరీరానికి శక్తితాటి ముంజలు కాలేయ సంబంధిత సమస్యలను తగ్గిస్తాయి. ఈ ముంజలలో అధిక మొత్తంలో ఉండే పొటాషియం మన శరీరంలో ఉండే విష పదార్ధాలను తొలగిస్తుంది. తాటి ముంజలు మన శరీరానికి కావాల్సిన శక్తిని ఇచ్చి అలసటను తగ్గిస్తాయి. ఇక ఎండాకాలంలో చాలా వేడి చేసి ఇబ్బంది పడే వారు తాటి ముంజలను తింటే శరీరం చల్లబడుతుంది. శరీరానికి చలువ చేకూర్చే తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు.తాటికల్లు ఆరోగ్య అద్భుతాలు తక్కువేం కాదు.. కానీ ఇది గుర్తు పెట్టుకోండి!తాటి ముంజలు సమ్మర్ లో చాలా అవసరంతాటి ముంజలలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. శరీరానికి మేలు చేసే పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి కాలంలో మన శరీరం నుండి చెమట బయటకు పోతుంది. శరీరంలోని పోషకాలు చెమట రూపంలో బయటకు పోతాయి. వాటిని భర్తీ చేయటానికి తాటి ముంజలు ఎంతో అవసరం.

# రోజంతా ఏసీలో ఉంటున్నారా? అయితే ఈ జబ్బులకు మీరే బాధ్యులు!

ఎండాకాలం వచ్చేసింది. బయట తీవ్రమైన ఎండలు దాటికి బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న వారు ఏసీ గదులకు పరిమితం అవుతున్నారు అయితే ఎక్కువగా ఏసిన వినియోగిస్తే అనారోగ్యాల బారిన పడటం ఖాయం అనే విషయాన్ని ఒకరు కచ్చితంగా తెలుసుకోవాలి. అసలు ఎక్కువగా ఏసీ ని ఉపయోగిస్తే వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి? మన ఆరోగ్యం ఏవిధంగా పాడవుతుంది అనే విషయాలను ప్రస్తుతం తెలుసుకుందాం ఏసీలో ఉంటే ఈ అనారోగ్యాలు ప్రస్తుతం ఎండలు దంచికొడుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు ఉక్కిరిబిక్కిరి అవుతునాన్నరు. వారం రోజులనుండి వాతావరణంలో చోటుచేసుకుంటున్న పెనుమార్పులు కారణంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటటంతో ఒకసారిగా వాతావరణం హీటెక్కి పోతుంది. ఈ వాతావరణానికి తట్టుకోలేక ఏసీ గదుల్లోనే ఎక్కువగా గడుపుతున్నారు అలా రోజంతా ఏసీ గదుల్లో ఉండటం వలన ఆరోగ్య సమస్యలు అధికవవుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. శ్వాస సంబంధిత వ్యాధులున్న వారికి , అస్తమా ,ఊబకాయం ఉన్నవారికి ఆరోగ్యం మరింతగా క్షీణిస్తుంది. ఎక్కువసేపు ఏసీ గదుల్లో ఉంటే నరాల బలహీనత ప్రతి మనిషి శరీరంలో మినిమం 20 డిగ్రీల వేడి వుంటుంది. సహజంగా వాతావరణంలో 20 డిగ్రీల నుండి 25 డిగ్రీలు ఉష్ణోగ్రత ఉంటే మనం తట్టుకోగలము .. అంటే మన శరీరానికి 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు అవసరం అలా కాకుండా గదిలో ఎక్కువగా లేదా సాధారణంగా ఏసీ వేసుకొని నిద్రపోతే బాడీ ఎక్కువగా చల్లగా మారి కాళ్ళ,చేతులు తిమ్మిర్లుగా మారే ఛాన్స్ ఉంటుంది. ఏసీలో ఎక్కువ ఉంటే తలనొప్పి ఎక్కువగా ఏసీ గదుల్లో ఉండటం వలన శరీరంలోని కండరాల పనితీరు తగ్గుతుంది. నరాలలో రక్త ప్రసరణ మందగిస్తుంది. కాబట్టి నరాలు బలహీనంగా మారుతాయి.. సాధారణంగా ఆరుబయట



చలి గాలిలో తిరిగే వారికి రానటువంటి జబ్బులు ఏసీ గాలితో వెంటనే వచ్చేస్తాయి. తల తిప్పడం మొదలుకొని ,వాంతులు చేసుకునే వరకు వారిపై ఏసీ ప్రభావం చూపుతుంది . చాలా మందిలో తలనొప్పి మొదలౌతుంది. ఏసీ ఎక్కువ వాడితే శరీరం డీ హైడ్రేషన్ కొంతమందిలో ఏసీ ని ఎక్కువగా ఉపయోగించడం వల్ల శరీరం డీహైడ్రేషన్ కు గురవుతుంది. చర్మం పొడి పొడటం, చర్మం దురదగా మారడం వంటివి చోటు చేసుకుంటాయి. ఎక్కువసేపు ఏసీలో ఉంటే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. అంతేకాదు ఏసీ గాలి వల్ల మెదడు కణాలు బలహీనపడి మెదడు సామర్థ్యం, పనితీరు దెబ్బతింటుంది. కీళ్ళ నొప్పులు, కళ్ళపైన ఏసీ ప్రభావం ఇక కీళ్ల నొప్పులు వంటి సమస్యలతో బాధపడేవారు ఏసీలో ఉండడం వల్ల బాడీ పెయిన్స్ తో పాటు కీళ్లనొప్పులు బాధిస్తాయి. ఏసీలో ఉంటే కీళ్ళ నొప్పుల సమస్య మరింత పెరుగుతుంది. ఏసీలో ఉండడం వల్ల కళ్ళు కూడా ప్రభావితమవుతాయి. కళ్ళు పొడిబారి ఇబ్బందికి గురవుతాయి. కనుక ఎండాకాలంలో ఏసీ వినియోగం ఎక్కువ మంచిది కాదు.

# పుట్టిన నెలను బట్టి మీకీ వ్యాధులు వచ్చే ఛాన్స్.. జాగ్రత్త!

పుట్టిన నెలలను బట్టి మనకు వచ్చే వ్యాధులు కూడా ఆధారపడి ఉంటాయి. ఏ నెలలో పుట్టిన వారు ఎటువంటి వ్యాధుల బారిన పడతారు అనేది ఒక అధ్యయనంలో వెల్లడయింది. జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉన్న మొత్తం 12 నెలల్లో ఒక్కొక్క నెలకు ఒక్కొక్క ప్రాధాన్యత ఉంటుంది. ఇక ఈ నెలలలో పుట్టిన వారికి ఎటువంటి సమస్యలు వస్తాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. జనవరి, ఫిబ్రవరి మార్చి నెలల్లో పుడితే వచ్చే వ్యాధులివే జనవరి మాసంలో పుట్టిన వారికి వెన్నునొప్పి, మైగ్రేన్, మలబద్ధకం, అల్సర్స్, గుండెపోటు, స్త్రీలకు మెనోపాజ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఫిబ్రవరి మాసంలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆర్థరైటిస్, రక్తంలో గడ్డలు ఏర్పడడం, థైరాయిడ్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది, మార్చి నెలలో పుట్టిన వారికి గుండె జబ్బులు, ఆస్తమా, రుమటాయిడ్ ఆర్థరైటిస్, కంటి శుక్లాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏప్రిల్, మే, జూన్ లలో పుడితే వచ్చే రోగాలివే ఏప్రిల్ మాసంలో పుట్టిన వారికి థైరాయిడ్, ఆస్టియోపోరోసిస్, ట్యూమర్లు, బ్రాంకైటిస్, ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది .మే నెలలో పుట్టిన వారికి ఆస్తమా, డయాబెటిస్, అలర్జీలు, మలబద్దకం, డిప్రెషన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జూన్ నెలలో పుట్టిన వారికి కంటి శుక్లాలు, గుండె జబ్బులు, బ్రాంకైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. జులై, ఆగస్ట్, సెప్టెంబర్ లో పుట్టినవారికి ఈ వ్యాధులకు అవకాశం జులై నెలలో పుట్టిన వారికి మెడనొప్పి, ఆర్థరైటిస్, ఆస్తమా, ట్యూమర్లు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఆగస్ట్ నెలలో పుట్టిన వారికి ఆస్తమా, థైరాయిడ్, పెద్ద ట్యూమర్ల వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. సెప్టెంబర్ నెలలో పుట్టిన వారికి మానసిక సమస్యలు, గుండె సమస్యలు, రక్తహీనత వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.


# ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయా? ఇంకెన్ని సమస్యలు వస్తాయో తెలుసా?



ఖర్జూరం.. తీయటి రుచికి, మెత్తటి స్పర్శకు మారుపేరు. ఎడారి ప్రాంతపు బంగారంగా పిలువబడే ఈ ఫలం ఎన్నో పోషక విలువలతో నిండి ఉంటుంది. తక్షణ శక్తిని అందించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, రక్తహీనతను తగ్గించడంలో ఖర్జూరం ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే చాలామంది ఖర్జూరాన్ని తమ ఆహారంలో భాగంగా చేసుకుంటారు. అయితే, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా పరిమితంగా తీసుకోవడం మంచిది. లేదంటే కొన్ని ప్రతికూల ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎవరు ఆ ఖర్జూరం తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర స్థాయిల పెంపు: ఖర్జూరంలో సహజ చక్కెరలు (ఫ్రక్టోజ్, గ్లూకోజ్) అధికంగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఖర్జూరం తింటే రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉంది. ఇది వారి ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. ఒకవేళ తినాలనిపిస్తే, వైద్యుల సలహా మేరకు చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. వారి డైట్‌లో భాగంగా ఇతర ఆహారాలను బ్యాలెన్స్ చేసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఊబకాయంతో బాధపడుతున్నవారు: ఖర్జూరంలో కేలరీలు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఒక సాధారణ సైజు ఖర్జూరంలో సుమారు 20-25 కేలరీలు ఉంటాయి. అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నవారు ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల వారి బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారు ఖర్జూరానికి దూరంగా ఉండటం లేదా చాలా తక్కువ మొత్తంలో తీసుకోవడం ఉత్తమం. ఒకవేళ తీసుకోవాలనుకుంటే, వారి రోజువారీ కేలరీల లెక్కల్లో దాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు పెంపు. ఖర్జూరంలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులకు ఇది మంచిదే అయినప్పటికీ, మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు లేదా హైపర్‌కలేమియాతో బాధపడుతున్నవారు ఎక్కువ పొటాషియం తీసుకోవడం ప్రమాదకరం. వారి శరీరంలోని మూత్రపిండాలు అదనపు పొటాషియంను సమర్థవంతంగా తొలగించలేవు. దీనివల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఇలాంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తినే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. జీర్ణ సంబంధిత సమస్యలు కొంతమందికి ఖర్జూరం తిన్న తర్వాత కడుపు ఉబ్బరం, గ్యాస్ లేదా ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తవచ్చు. ఖర్జూరంలోని అధిక ఫైబర్ కంటెంట్ మరియు కొన్ని సహజ చక్కెరలు కొందరికి సరిపడకపోవచ్చు. ముఖ్యంగా ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్) వంటి సమస్యలు ఉన్నవారు ఖర్జూరం తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఖర్జూరం తిన్న తర్వాత అసౌకర్యంగా అనిపిస్తే, దానిని పూర్తిగా మానేయడం మంచిది. ఇలా ట్రై చేయండి!! సార్బిటాల్ అలర్జీ: ఖర్జూరంలో సార్బిటాల్ అనే ఒక రకమైన చక్కెర ఆల్కహాల్ ఉంటుంది. కొంతమందికి ఈ సార్బిటాల్ పడకపోవచ్చు లేదా దాని వల్ల అలర్జీ వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు ఖర్జూరం తింటే కడుపు నొప్పి, విరేచనాలు లేదా ఇతర అలర్జిక్ రియాక్షన్స్ ఎదుర్కొనే అవకాశం ఉంది. సార్బిటాల్ అలర్జీ ఉన్నట్టు తెలిసినవారు ఖర్జూరానికి దూరంగా ఉండాలి. ఖర్జూరం ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు అయినప్పటికీ, ఈ ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు దానిని తినే ముందు ఒకసారి ఆలోచించడం లేదా వైద్యుడి సలహా తీసుకోవడం చాలా ముఖ్యం. మీ శరీరం యొక్క అవసరాలను మీ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకుని సరైన ఆహారం తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యంగా ఉండగలరు. ఏదైనా ఆహారాన్ని తీసుకునే ముందు మీ ఆరోగ్య నిపుణుడిని సంప్రదించడం ఎల్లప్పుడూ మంచిది.

# రక్తపోటు, గుండె జబ్బులను తగ్గిండమే కాదు.. కొలెస్ట్రాల్‌ను కరిగించే బేబీ గ్రీన్స్! ఇలా ట్రై చేయండి!!

ఆరోగ్యకరమైన జీవితం కోసం చూస్తున్నారా? మీ ఆహారంలో పోషకాలను పెంచడానికి ఒక సులభమైన రుచికరమైన మార్గం కోసం చూస్తున్నారా? మైక్రోగ్రీన్స్ కంటే ఎక్కువ చూడకండి! ఈ చిన్న మొక్కలు పోషకాలతో నిండి ఉన్నాయి . మీ ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మైక్రోగ్రీన్స్ అంటే ఏమిటి? మైక్రోగ్రీన్స్ అంటే కూరగాయలు , మూలికల యొక్క చిన్న, లేత మొక్కలు, ఇవి విత్తనాలు మొలకెత్తిన తర్వాత 7-14 రోజులలోపు కోస్తారు. అవి మొలకలు , బేబీ గ్రీన్స్ మధ్య వస్తాయి. వాటి పూర్తి పరిపక్వ ప్రతిరూపాల కంటే చాలా ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయి. మైక్రోగ్రీన్స్ వివిధ రకాల రంగులు, రుచులు , అల్లికలలో వస్తాయి, మీ భోజనానికి , స్నాక్స్‌కు ఒక ఉత్తేజకరమైన , పోషకమైన అదనంగా వాటిని తయారు చేస్తాయి. మైక్రోగ్రీన్స్ యొక్క పోషక ప్రొఫైల్: ఈ చిన్న మొక్కలు పోషక శక్తి కేంద్రాలుగా పరిగణించబడటానికి ఒక కారణం ఉంది. మైక్రోగ్రీన్స్ విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు , ఇతర ప్రయోజనకరమైన మొక్కల సమ్మేళనాల యొక్క అద్భుతమైన మూలం. వాస్తవానికి, కొన్ని అధ్యయనాలు మైక్రోగ్రీన్స్ వాటి పరిపక్వ ప్రతిరూపాల కంటే 40 రెట్లు ఎక్కువ పోషకాలను కలిగి ఉంటాయని సూచిస్తున్నాయి! మైక్రోగ్రీన్స్‌లో సాధారణంగా కనిపించే కొన్ని ముఖ్యమైన పోషకాలు దాగి ఉంటాయి. దీనిలో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి , యాంటీఆక్సిడెంట్‌గా పనిచేయడానికి సహాయపడతాయి. ఈ బేబీ గ్రీన్స్‌లో విటమిన్ కె రక్తం గడ్డకట్టడానికి, ఎముకల ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిల్లో దాగిన విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, కణాలను నష్టం నుండి రక్షించడానికి సహాయపడుతుంది. ఖనీలివతీవట ఃఎ అంతే కాకాకుండా వీటిల్లో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది విటమిన్ ఎ గా మార్చబడుతుంది, ఇది కంటి చూపు, రోగనిరోధక వ్యవస్థ , కణాల పెరుగుదలకు అవసరం. ఈ మైక్రోగ్రీన్స్ లో ఫోలేట్ కణాల పెరుగుదల , అభివృద్ధికి అవసరం, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా ముఖ్యమైనది. దీనిలోని పొటాషియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ మరియు రాగి వంటివి, శరీరంలోని అనేక విధులకు అవసరం. ఆరోగ్య ప్రయోజనాలు: మైక్రోగ్రీన్స్ యొక్క సమృద్ధిగా ఉన్న పోషక ప్రొఫైల్ వాటికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వలన, మైక్రోగ్రీన్స్ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడానికి సహాయపడతాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్ రక్తపోటును తగ్గించడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడానికి , గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి: మైక్రోగ్రీన్స్‌లో ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థను ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. కంటి ఆరోగ్యాన్ని కాపాడుతాయి: బీటా-కెరోటిన్, లుటీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు మైక్రోగ్రీన్స్‌లో పుష్కలంగా ఉన్నాయి, ఇవి వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత , కంటిశుక్లం వంటి కంటి వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడతాయి. బరువు నిర్వహణకు సహాయపడతాయి: మైక్రోగ్రీన్స్ తక్కువ కేలరీలు , అధిక ఫైబర్ కలిగి ఉంటాయి, కాబట్టి అవి బరువు నిర్వహణకు సహాయపడతాయి. అవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచడంలో సహాయపడతాయి , అతిగా తినకుండా నిరోధిస్తాయి. యాంటీఆక్సిడెంట్ రక్షణను అందిస్తాయి: మైక్రోగ్రీన్స్ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉన్నాయి, ఇవి కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షించడానికి




సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ , గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతాయి. శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి: కొన్ని మైక్రోగ్రీన్స్ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది శరీరంలో మంటను తగ్గించడానికి, కీళ్లనొప్పులు మరియు తాపజనక ప్రేగు వ్యాధి వంటి పరిస్థితుల నుండి ఉపశమనం పొందడానికి సహాయపడుతుంది. మైక్రోగ్రీన్స్‌ను ఎలా ఉపయోగించాలి? మీ ఆహారంలో మైక్రోగ్రీన్స్‌ను చేర్చడం చాలా సులభం! వాటిని వివిధ రకాలుగా ఆనందించవచ్చు. మీ సలాడ్‌లకు పోషణ, రుచి యొక్క పేలుడు కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. శాండ్‌విచ్‌లు, ర్యాప్‌లకు క్రంచ్ , పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను జోడించండి. సూప్‌లు , స్మూతీలకు పోషకాలను పెంచడానికి మైక్రోగ్రీన్స్‌ను కలపండి. మీ వంటకాలకు రంగు, పోషణ కోసం మైక్రోగ్రీన్స్‌ను గార్నిష్‌గా ఉపయోగించండి. మైక్రోగ్రీన్స్‌ను నేరుగా ఒక ఆరోగ్యకరమైన , సంతృప్తికరమైన స్నాక్‌గా ఆస్వాదించండి. మీ స్వంత మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోండి: మైక్రోగ్రీన్స్‌ను పెంచడం చాలా సులభం , సరదాగా ఉంటుంది. ఇది మీ స్వంత తాజా, పోషకమైన ఆహారాన్ని కలిగి ఉండటానికి ఒక గొప్ప మార్గం. మీరు విత్తనాలు, మొలకెత్తే ట్రే, కొన్ని ప్రాథమిక సరఫరాలతో ఇంట్లోనే మైక్రోగ్రీన్స్‌ను పెంచుకోవచ్చు. మైక్రోగ్రీన్స్ చిన్నవి కావచ్చు, కానీ అవి పోషకాలు , ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉన్నాయి. మీ ఆహారంలో వీటిని చేర్చడం అనేది మీ ఆరోగ్యాన్ని పెంచడానికి , అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి ఒక సులభమైన , రుచికరమైన మార్గం. కాబట్టి, ముందుకు సాగండి , మైక్రోగ్రీన్స్‌ను ప్రయత్నించండి.



# స్పోర్ట్స్ న్యూస్

# పీసీబీ పరువు తీసిన పాకిస్థాన్ క్రికెటర్..

స్పోర్ట్స్ డెస్క్: ప్రస్తుతం ప్రేక్షకులు లేకుండానే పాకిస్థాన్ సూపర్ లీగ్ జరుగుతోంది. ఏదో భారత్‌కు పోటీగా నిర్వహించాలనే తాపత్రయమే తప్ప.. ఆ లీగ్.. గల్లీ మ్యాచుల కంటే దారుణంగా ఉందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పీఎల్‌ఎల్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం కూడా రేగింది. ఇలా ఏదో ఒక విధంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నవ్వుల పాలవుతుంటే... తాజాగా దేశ వెటరన్ క్రికెటర్..బోర్డు పరువే తీసేశాడు.పీఎస్‌ఎల్‌ను ఉద్దేశించి ఆ దేశ సీనియర్ క్రికెటర్ అహ్మద్ షెజాద్ చేసిన



వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్‌లో అమ్ముడుపోని వాళ్లు మాత్రమే పీఎస్ఎల్ వైపు చూస్తున్నారంటూ పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) పరువు తీశాడు. అంతేకాక ఐపీఎల్‌తో పీఎస్ఎల్‌ను పోలుస్తున్న వారికి తన మాటలతో చురకలు అంటించాడు.తన యూట్యూబ్ ఛానెల్‌లో షెజాద్ మాట్లాడుతూ.. 'ఐపీఎల్ నుంచి రిటైర్ అయిన వాళ్లు, లేదంటే ఐపీఎల్‌లో కెరీర్ ముగిసిపోయిందని భావించిన ఆటగాళ్లు, అక్కడి వేలంలో అమ్ముడుపోని వాళ్లు మాత్రమే పీఎస్ఎల్‌లో ఆడేందుకు వస్తున్నారు. డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్ ఐపీఎల్‌లో కెరీర్ ముగిసిన తర్వాతే ఇక్కడికి వచ్చారు. చిన్న అవకాశం దొరికినా చాలా మంది ఐపీఎల్‌లోనే కొనసాగుతారు. పీఎస్ఎల్ వేలంలో అమ్ముడుపోయినప్పటికీ ఐపీఎల్ నుంచి ఆఫర్ వస్తే మాత్రం అక్కడికే వెళ్తారు. అలా వెళ్తున్న వారిలో మీరు ఎంతమందిపై నిషేధం విధించగలరు?' అంటూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డును షజాద్ ప్రశ్నించాడు.ఇక పాక్ మీడియాపై కూడా షెజాద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పీఎస్ఎల్ ను ప్రమోట్ చేస్తున్నామని భ్రమలో పరువుతు తీస్తున్నారంటూ ఫైర్ అయ్యాడు. 'కుశాల్ మెండిస్ పీఎస్ఎల్‌లో ఆడుతున్నాడు. అతడి దగ్గరికి వెళ్లి.. గతేడాది మీరు ఈ లీగ్ వదిలి ఐపీఎల్‌కు వెళ్లారు కదా! దాని గురించి మీ మాట్లాడండి?' అని మనోళ్లు అడుగుతున్నారు. అసలు ఇవేం ప్రశ్నలు?. అలానే రిలీ రొసోవ్ దగ్గరికి వెళ్లి.. ఐపీఎల్‌తో పీఎస్ఎల్‌ను పోల్చమంటారు. అతడు ఇప్పుడు పీఎల్ఎల్‌లో ఉన్నాడు కాబట్టి ఐపీఎల్‌ను ఎలా పొగడగలడు?. అందుకే దాటవేత ధోరణిలో ఏదేదో చెప్పాడు' అని అహ్మద్ షెజాద్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

# ఒకే ఓవర్లో ఐదు సిక్స్‌లు కొట్టాడని హిట్టర్‌గా చూస్తారా: రింకు సింగ్‌పై విమర్శలు

ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ అత్యంత పేలవ ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్.. ఇంకా గెలుపు ఖాతా తెరవలేదు. కామెరూన్ గ్రీన్, రింకు సింగ్ లాంటి స్టార్ ప్లేయర్లు విఫలమవుతుండటంతో కేకేఆర్ తీవ్ర ఇబ్బందులు పడుతోంది. గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. అటు బ్యాట్‌తోనూ, ఇటు బంతితోనూ ప్లేయర్లు రాణించడం లేదు. అయితే 2024 ఐపీఎల్ సీజన్‌లో స్టార్ ప్లేయర్ రింకు సింగ్ ఒకే ఓవర్లో ఐదు సిక్స్‌లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించిన



విషయం తెలిసిందే. అప్పటి నుంచి అతడిని హిట్టర్‌గా భావించి ఫినిషర్‌గా కొనసాగిస్తున్నారు. తాజాగా రింకు కూడా ఫామ్ లేమితో సతమతమవుతుండటంతో అతడిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రింకు సింగ్ బ్యాటింగ్ తీరుపై టీమిండియా మాజీ క్రికెటర్ క్రిస్ శ్రీకాంత్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.'ఎప్పుడో ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు బాదాడని రింకు సింగ్‌ను హిట్టర్‌గా భావిస్తున్నారా? అదే సరైంది కాదు. అతడు స్ట్రైక్ రొటేట్ చేయగలడు కానీ భారీ షాట్లు కొట్టేంత సామర్థ్యం లేదు. రింకును నంబర్ 5లో బ్యాటింగ్‌కు పంపడం సరైన వ్యూహం కాదు. అతడికి నంబర్ 7 స్థానం సరిపోతుంది. చివర్లో కొద్ది ఓవర్లలో పరుగులు చేయగలడు కానీ ఎక్కువ రన్‌రేట్ ఉన్నప్పుడు ఒత్తిడి గురై పరుగులు చేయడానికి ఇబ్బంది పడతాడు' అని క్రిస్ శ్రీకాంత్ వెల్లడించాడు.కేకేఆర్ బ్యాటింగ్ యూనిట్ పై క్రిస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'యువ ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ మినహా ఇతర బ్యాటర్లు ఎవరూ గెలవాలనే ఉద్దేశంతో ఆడటం లేదు. ముఖ్యంగా ఓపెనర్ ఫిన్ అలెన్ నిర్లక్ష్యంగా షాట్లు ఆడుతున్నాడు. ఒకే విధమైన బంతికి ప్రతి మ్యాచ్‌లోనూ ఔటై పెవిలియన్ చేరుతున్నాడు. అతడి బ్యాటింగ్‌లో మార్పు రాకపోతే.. అలెన్ స్థానంలో సీఫర్ట్‌కు అవకాశం దక్కుతుంది. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్ అయిన కేకేఆర్ ఇంకా గెలుపు ఖాతా తెరవకపోవడం విడ్డూరం' అని క్రిస్ శ్రీకాంత్ విమర్శించాడు.

# ఐపీఎల్ 2026: రోహిత్ శర్మ గాయంపై కీలక అప్‌డేట్..

ఏప్రిల్12న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో ముంబై ఓపెనర్ రోహిత్ శర్మ కు గాయమైన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో రోహిత్ 13 బంతుల్లో 19 పరుగులు చేసి రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో 241 పరుగుల లక్ష్య ఛేదనలో ముంబై 222 పరుగులకే పరిమితమైంది. ఇదే సమయంలో రోహిత్ గాయంపై ముంబై మేనేజ్‌మెంట్‌తో సహా అందరిలో ఆందోళన నెలకొంది. రోహిత్ గాయంపై తాజా అప్‌డేట్ వచ్చింది.కండరాలు పట్టేయడంతో మైదానం వీడిన అతడికి.. వైద్యులు స్కానింగ్ తీశారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ గాయానికి సంబంధించి మెడికల్ రిపోర్ట్ వచ్చేసింది. ఆ రిపోర్ట్ ప్రకారం ఎలాంటి చీలిక లేదని తేలింది. దీంతో ముంబై ఇండియన్స్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే రేపు(గురువారం) పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడతాడో? లేదో అనే దానిపై అనిశ్చితి నెలకొంది. గాయం తీవ్రత ఎక్కువగా లేకపోవడంతో తొలుత అందరూ అనుకున్నట్లు మరిన్ని మ్యాచులకు మాత్రం దూరమయ్యే అవకాశం లేదు. సాయంత్రానికి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది.'రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ సమయంలో కండరాలు పట్టేయడంతో రోహిత్ మైదానం వీడాడు. స్కానింగ్‌లో ఎలాంటి సమస్య కనిపించలేదు. దీంతో మరిన్ని మ్యాచులకు దూరం అవుతాడనే ఊహాగానాలకు తెరపడింది. పంజాబ్‌తో జరిగే మ్యాచ్‌కు రోహిత్ ఆడేది లేనిది మేనేజ్‌మెంట్ చేతుల్లోనే ఉంది. అతడిని ఇంపాక్ట్ ప్లేయర్‌గానైనా బరిలోకి దింపే అవకాశం లేకపోలేదు' అని ఐపీఎల్ వర్గాలు పేర్కొన్నాయి. ఇక ముంబై ఇండియన్స్ విషయానికి వస్తే.. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఈ జట్టు నాలుగు మ్యాచులు ఆడి ఒక విజయాన్ని మాత్రమే నమోదు చేసింది. ప్లేఆఫ్స్‌కు చేరుకోవాలంటే ఇకపై ఆడే ప్రతి మ్యాచ్‌లోనూ గెలవాల్సిందే.




# అజింక్య రహానేకు 12 లక్షల జరిమానా



చెన్నై: కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానే(కు ఫైన్ పడింది. అతనికి 12 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ వేశారు. ఈ సీజన్‌లో కోల్‌కతా పర్ఫార్మెన్స్ మరీ దారుణంగా ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 32 రన్స్ తేడాతో కోల్‌కతా ఓటమి పాలైంది. టాటా ఐపీఎల్‌లో భాగంగా జరిగిన 22వ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా రహానేకు ఫైన్ వేసినట్లు ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో చెప్పింది. ఈ సీజన్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద తొలిసారి నేరంగా పరిగణిస్తూ ఆ ఫైన్ వేసినట్లు చెప్పారు. శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో తన తదుపరి మ్యాచ్ కోల్‌కతా ఆడనున్నది


# ధోని సూచనలతోనే నూర్ కాస్తా కోహి'నూర్'గా మారాడు: సీఎస్కే బౌలింగ్ కోచ్



ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ రెండో విజయాన్ని నమోదు చేసింది. సొంత మైదానం చెపాక్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 32 పరుగుల తేడాతో గెలిచింది. కేకేఆర్ ముందు 200 కంటే తక్కువ లక్ష్యం ఉంచి మరీ గెలవడం గమనార్హం. అయితే గత మ్యాచుల్లో పెద్దగా రాణించని సీఎస్కే స్టార్ బౌలర్ నూర్ అహ్మద్.. ఈసారి సత్తా చాటాడు. తన నాలుగు ఓవర్ల కోటాలో 21 పరుగుల మాత్రమే ఇచ్చి వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడికి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు కూడా దక్కింది. అయితే నూర్ సూపర్ స్పెల్ వెనుక ధోని ఇచ్చిన సూచనలు కీలక పాత్ర పోషించాయని సీఎస్కే బౌలింగ్ కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ వెల్లడించాడు.'పిచ్ చాలా బాగుంది. స్పిన్నర్లకు బాగా సహకారం లభించింది. ఇతర పిచ్‌లు కొంచెం ఫ్లాట్‌గా ఉంటాయి. కోల్‌కతాతో ఆడిన పిచ్ బెటర్. నూర్ అహ్మద్ ఈ మ్యాచ్ ముందు వరకూ పెద్దగా ప్రభావం చూపించలేదు. దీంతో ఈసారి ఎలాగైనా మంచి ప్రదర్శన ఇవ్వాలనే లక్ష్యంతో బరిలోకి దిగాడు. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఎంఎస్ ధోనితో సుదీర్ఘంగా చర్చించాడు. ప్రాక్టీస్ సెషన్స్‌లో ధోని విలువైన సూచనలు ఇచ్చాడు. లెగ్ బ్రేక్‌కు సంబంధించి చేసిన సూచన ఈ మ్యాచ్‌లో బాగా ఉపయోగపడింది. ధోని చేసిన ఆ సూచనల వల్లే నూర్.. కేకేఆర్ మ్యాచ్‌లో కోహినూర్ అయ్యాడు' అని శ్రీధరన్ తెలిపాడు.'నూర్ అహ్మద్‌కు మొదట్లో ఎక్కువ వికెట్లు రాకపోవడానికి ఫ్లాట్ పిచ్‌లూ ఓ కారణం. అలాంటివాటిపై ఎలాంటి బౌలింగ్ చేయాలనే దానిపై వర్కౌట్ చేస్తున్నాడు. తన తొలి ఓవర్లో షార్ట్ లేదా ఫుల్‌గా బంతిని విసరడం వల్ల కాస్త ఎక్కువగా పరుగులు ఇచ్చేశాడు. ఎప్పుడైతే లెంగ్త్‌ను సరిచేసుకుంటాడో.. అతడి బౌలింగ్‌ను ఆడటం కష్టంగా మారుతుంది. మరో స్పిన్నర్ అకీల్ కూడా మంచి బౌలింగ్ చేశాడు. నూర్ బలం బంతిని నెమ్మదిగా స్పిన్ చేయడం. బ్యాటర్ అనుకున్నంత వేగంగా బంతి రాదు. నిలకడగా బంతిని టర్న్ చేస్తే నూర్‌ను ఆడటం బ్యాటర్లకు చాలా కష్టం. నిరంతరం నేర్చుకునేందుకే అతడు ప్రయత్నిస్తూ ఉంటాడు' అని శ్రీధరన్ శ్రీరామ్ చెప్పుకొచ్చాడు.

# స్లో ఓవర్ రేట్: ప్లేయర్లకు కాదు.. అంపైర్లకు జరిమానా విధించాలి: ఎంసీసీ హెడ్ ఫ్రేజర్ స్టీవార్ట్


ఐపీఎల్ 2026 ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. అయితే కొన్ని సందర్భాల్లో మ్యాచ్‌లు ఆలస్యంగా సాగడం సహజమే. మరీ ఆలస్యం అయితే మాత్రం స్లో ఓవర్ రేట్ అంటూ ఆయా జట్ల కెప్టెన్లపై మ్యాచ్ రిఫరీ జరిమానా విధిస్తారు. తొలిసారికి రూ.12 లక్షలు, రెండోసారి అయితే కెప్టెన్‌కు రూ.24 లక్షలు, ఆటగాళ్లకు రూ.6 లక్షల చొప్పున ఫైన్ పడుతోంది. అదే మూడోసారి జరిగితే కెప్టెన్‌కు ఏకంగా రూ.30లక్షలు, ఒక డీమెరిట్ పాయింట్ జతవుతోంది. అయితే ఈ విషయంపై



మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ హెడ్ ఫ్రేజర్ స్టీవార్ట్ ఘాటుగా స్పందించారు. స్లో ఓవర్ రేట్‌కు కేవలం ప్లేయర్లను బాధ్యులను చేయడం సరికాదని.. అంపైర్లకూ ఇదే నిబంధన వర్తింపజేయాలని సూచించారు.'అంపైర్ల వల్లే మ్యాచ్‌లు ఆలస్యం అవుతున్నాయి. మ్యాచ్‌ను త్వరగా పూర్తి చేయించడం వారి బాధ్యత. మ్యాచ్‌ను చూస్తోన్న కోట్లాది మందికి ప్రతి బ్రేక్ ఓ ప్రచార అవకాశంగా మారింది. క్రికెట్ చట్టాల ప్రకారం.. హెచ్చరికలు, ఐదు పరుగుల పెనాల్టీలకు అనుమతి ఉంది. వాటిని అమలు చేయడానికీ అంపైర్లు సంకోచిస్తున్నారు. అందుకే నేనొక సూచన చేయాలనుకుంటున్నా.. స్లో ఓవర్ రేట్ ఎదురైన ప్రతిసారీ అంపైర్లకు జరిమానాలు విధించాలి. అప్పుడు కానీ మ్యాచ్‌లు వేగంగా జరగవు. మ్యాచ్‌కు ఎక్కువ ఆటంకాలు జరగడం వల్ల చూడాలనే ఆసక్తి తగ్గుతోంది. అదే ది హండ్రెడ్ లీగ్‌లో ఎప్పుడైతే వికెట్ పడుతుందో.. వెంటనే 60 సెకన్ల క్లాక్ స్టార్ట్ అవుతుంది. తర్వాత బ్యాటర్ రెడీగా ఉండాలి. లేకపోతే ఐదు పరుగుల పెనాల్టీ ఎదుర్కోవాల్సిందే. ఇక్కడి వాతావరణం చాలా వేడిగా ఉంటుందని తెలుసు. ప్లేయర్లూ ఎక్కువగా డ్రింక్స్ తీసుకోవాల్సి ఉంటుంది. అయితే వాటిని తీసుకెళ్లే వారిలో ఎలాంటి తొందర కనిపించడం లేదు. అంపైర్లు కూడా చూసి చూడనట్టే ఉంటున్నారు' అని ఫ్రేజర్ స్టీవార్ట్ వెల్లడించారు.

# ఆ చిట్కాతో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన చేశాను: నూర్ అహ్మద్

ఐపీఎల్ 2026లో భాగంగా మంగళవారం చెపాక్ స్టేడియం వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన చెన్నై సూపర్ కింగ్స్ 32 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో నూర్ అహ్మద్(3/21) అద్భుత ప్రదర్శనతో కేకేఆర్ పతనాన్ని శాసించి.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఇక మ్యాచ్ అనంతరం..తన ప్రదర్శనపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఓ చిట్కా తనకు బాగా ఉపయోగపడిందని తెలిపాడు.నూర్ అహ్మద్ మాట్లాడుతూ..' నా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించినందుకు చాలా ఆనందంగా ఉంది. విపరీతమైన ఉక్కపోతగా ఉన్న పరిస్థితుల్లో నా చేతి వేళ్లు తడవకుండా పొడిగా ఉంచుకోవాలని భావించాను. మ్యాచ్ సమయంలో నా చేతి వేళ్లను పొడిగా ఉంచుకునేందుకు ప్రయత్నం చేశాను. చేతి వేళ్లను పొడిగా ఉంచుకోవాలనే చిట్కా బాగా పనిచేసింది. దాంతో నేను అనుకున్న ప్రదేశంలో బంతిని వేయగలిగాను' అని తెలిపాడు.'ఈ పిచ్ పరిస్థితి కూడా నాకు చాలా మంచిగా అనిపించింది. బ్యాట్‌పైకి బంతి అంత సులువుగా రావడం లేదని నేను గుర్తించాను. ఆ పరిస్థితిని మాకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించాను. అందులో విజయం సాధించాను. ఇలాంటి ప్రదర్శనలు చాలా ఆత్మవిశ్వాసాన్ని ఇస్తాయి. తదుపరి మ్యాచ్‌ల్లో కూడా జట్టు కోసం మరింత కష్టపడి పని చేస్తాను' అని నూర్ అహ్మద్ వెల్లడించాడు. కేకేఆర్ మ్యాచ్‌లో నూర్ అహ్మద్ నాలుగు ఓవర్లు వేసి..కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు. అంతేకాక అజింక్య రహానే, రింకూ సింగ్, గ్రీన్ వంటి డేంజరస్ ప్లేయర్లను ఔట్ చేశాడు.




# కంటెంట్ నచ్చితేచే క్యారెక్టర్లైనా చేస్తా!! : డా. రాజశేఖర్






యాంగ్రీ హీరో డా.రాజశేఖర్‌ను ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ సత్కరించింది. డా.రాజశేఖర్ కమ్ బ్యాక్ మూవీ "బైకర్" సినిమాలో ఆయన నటించిన పాత్రకు మంచి గుర్తింపు రావడంతో ఆయనకు క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు ప్రభు, అధ్యక్షులు జె.వి. బత్తుల ప్రసాద్‌రావు, సెక్రటరీ సురేష్‌కొండేటి తదితరులు బొకేను అందజేశారు. అనంతరం క్రిటిక్స్ ట్రెజరర్ భరద్వాజ సన్మాన పత్రాన్ని ఆయనకు చదివి వినిపించి, ఆయనకు అందజేయడం జరిగింది.సీనియర్ జర్నలిస్ట్, క్రిటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ప్రభు మాట్లాడుతూ... రాజశేఖర్ నటన గురించి మనం ప్రత్యేకించి మాట్లాడక్కర్లేదు. అంకుశం ఆగ్రహం వంటి చిత్రాల్లో ఆయనది గ్రేట్ పెర్ఫార్మెన్స్. మనతో ఆయన అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మన వెంకటేశ్వరావుగారు ఎప్పుడూ మాట్లడని వారు ఆమన కూడా మాట్లాడారు అంటేనే చెప్పవచ్చు ఆయన మీడియాతో ఎంత చక్కగా ఉంటారో. సెకండ్ ఇన్నింగ్స్ లో ఆయన స్పిరిట్‌గాని ఆయన ఉత్సాహం మరింత రెట్టింపుగా ఉండాలి. ఫిలిం క్రిటిక్స్ చేస్తున్నారంటే దానికి ఒక గొప్పతనం ఏర్పడుతుంది. అప్పట్లో అక్కినేని నాగేశ్వరరావుగారు ఒకానొక సమయంలో ఫిలిం క్రిటిక్స్ చేసిన సన్మానం అనేది ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను అన్నారు. రాజశేఖర్‌గారి సహాయ సహకారాలు ఎప్పటికీ మన అందరికీ ఉంటాయి" అని అన్నారు.జీవితరాజశేఖర్ మాట్లాడుతూ... "మనమందరం ఒక ఫ్యామిలీలాంటి వాళ్ళం. మీడియాతో మాకు ఎప్పుడూ బావుంటది. మమ్మల్ని మీరు ఎప్పుడూ కించపరచలేదు. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా ఎక్కువయిపోయి వాటిల్లో వచ్చే కొన్ని వార్తల వల్ల అసలు మీడియా ఏంటి జర్నలిజం ఏంటి అని కొంత కన్ఫ్యూజన్‌కి గురయ్యాను. రాజశేఖర్‌గారికి ఎన్నో అవకాశాలు వచ్చినా తను ఇన్‌స్పైర్ అయ్యే పాత్రలు రాక చేయడం లేదు. అదే విషయాన్ని ఆయన "బైకర్" ప్రమోషన్స్ సమయంలో చెబితే. దానికి... "రాజశేఖర్‌గారు క్యారెక్టర్స్ అడుగుతున్నారు" అన్నారు. ఆఫర్స్ అనేకం వస్తున్నాయి. నచ్చిన పాత్రలు రావడంలేదు అన్నారు. ఈ రోజు మిమ్మల్ని అందరినీ ఇలా కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. మొత్తం ఫ్యామిలీని కలిసినట్లు అనిపించింది" అని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ బాలరెడ్డి మాట్లాడుతూ... డా.రాజశేఖర్ చాలా విలక్షణమైన కథానాయకుడు. ఆయన నటించిన అంకుశం, తలంబ్రాలు చాలా అద్భుతమైన సినిమాలు. ఆయన సినిమాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో సంచలనాలు సృష్టించాయి. క్రిటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన మీట్ ది ప్రెస్ కి వచ్చిన మొట్ట మొదటి హీరో డా. రాజశేఖర్ అని అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ మోహన్ గోటేటి మాట్లాడుతూ.. ఎన్ని హిట్లు వచ్చినా సరే ఆయన ఎప్పటిలానే ఉంటారు. కాస్త కూడా గర్వం ఉండదు. ఎప్పుడూ అందరితో కలిసి ఎంతో సరదాగా ఒక ఫ్యామిలీలాగా ఉంటారు. అంకుశం లాంటి సినిమా ఆయన కెరియర్‌లో ఎంత పెద్ద హిట్ ఇచ్చినప్పటికీ ఆయన బిహేవియర్‌లో కొంచం కూడా తేడా లేదు. అప్పట్లో రాఘవేంద్రరావు అల్లరి ప్రియుడు అని రాజశేఖర్‌ని తీసుకువాచ్చారేంటి.... ఈయన యాక్షన్ హీరో కదా అంటే మీరు అలాగే రాసుకోండి. యాక్షన్ హీరోని అల్లరి ప్రియుడులా రాఘవేంద్రరావు ఎలా చూపిస్తాడు అని మీరు రాసుకోండి అన్నారు. అలా ఏ పాత్రనైనా ఆయన చాలా అద్భుతంగా చేయగలరు. కల్లాకపటం లేని మనిషి. ఎక్కడ ఏమి మాట్లాడాలో కూడా తెలియని మనిషి. జీవితగారు ఉండబట్టి అన్నీ కవర్ చేసుకుంటూ వస్తున్నారు. బైకర్ చిత్రంతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. ఇక ముందు కూడా మరిన్ని సినిమాలు చేసి మంచి పేరు తెచ్చుకోవాలి" అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ ట్రేడ్‌గైడ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాజశేఖర్‌గారితో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఈ రోజు పిలవగానే వచ్చి మాకు సహకరించినందుకు చాలా ఆనందంగా ఉంది" అన్నారు. క్రిటిక్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ మాట్లాడుతూ.. రాజశేఖర్‌గారు నటించిన అన్ని చిత్రాలు నేను కవర్ చేశాను" అంటూ పాత విషయాలను గుర్తు చేసుకున్నారు.సీనియర్ జర్నలిస్ట్ గిరిధర్ మాట్లాడుతూ... రాజశేఖర్‌గారితో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. నేను కొన్ని రోజులు ఆయనకు పీఆర్‌ఓగా చేశాను. ఆయనది చాలా ప్లెయిన్ హార్ట్. నేను స్టార్ట్ చేసిన"మా ఫ్యామిలీ డాక్టర్" మ్యాగజైన్‌కు గౌరవ సంపాదకులుగా ఉన్నారు. ఏదో ఆయన పేరు ఉంటే నా మ్యాగజైన్‌కి క్రేజ్ వస్తుందనుకుంటే.. ఆయన మాత్రం దానికి సంబంధించి నాకు ఎన్నో పుస్తకాలను అందజేశారు. అంత డెడికేషన్ ఉన్న వ్యక్తి రాజశేఖర్‌గారు. ఆయన నటించిన అల్లరిప్రియుడు చిత్రానికి నేను పీఆర్‌ఓగా చేశాను" అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ ఆర్‌డిఎస్‌ప్రకాశ్ మాట్లాడుతూ... శివయ్య సినిమా టైమలో బి.ఎ. రాజుగారు ఇంటర్వ్యూ తీసుకోమన్నారు. అప్పుడు రాజశేఖర్‌గారు ఎంతో బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ ఆయన నాకు సమయాన్ని కేటాయించి ఇంటర్వ్యూ ఇచ్చారు. సడెన్‌గా ఆయన చెన్నై వెళుతుంటే... ఎయిర్‌పోర్ట్ కి వెళ్ళేవరకు కారులో ఇంటర్వ్యూ తీసుకోమన్నారు. అంతేకాక ఆయన ఎంతో గ్రేట్ పెర్ఫార్మర్. ఆయన మా డాక్టర్ కూడా మా నాన్నగారికి మా అబ్బాయికి మంచి మెడిసిన్ ఇచ్చారు" అన్నారు.హీరో రాజశేఖర్ మాట్లాడుతూ... ఏప్రిల్ 3 బైకర్ సినిమా రిలీజయింది. అప్పటి నుంచి నా పాత్రకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది ఎంతో మంది ఫోన్లు చేసి మెచ్చుకున్నారు. కానీ నా మనసులో ఇక్కడికి రావడం అనేది చాలా ఆనందంగా ఉంది. క్రిటిక్స్ అసోసియేషన్ అంటే నాకు ప్రత్యేక గౌనవం ఉంది. వేరే అవార్డులతో పోల్చితే ఇదే నాకు చాలా పెద్ద అవార్డు. అంకుశం ముందు నాకు యాక్సిడెంట్ అయింది. అంకుశం పెద్ద హిట్ అయింది. ఆ తరువాత వచ్చిన మగాడు సినిమా కూడా పెద్ద హిట్ అయింది. అదే విధంగా ఇటీవలె మళ్లీ నాకు యాక్సిడెంట్ అయింది. బైకర్ మంచి హిట్ అయింది. ఆ తరువాత వస్తున్న సినిమా కూడా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను. ఇప్పుడిప్పుడే కాస్త బెటర్‌గా ఫీలవుతున్నాను. బైకర్ హిట్ మాత్రం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. ఎందుకంటే సక్సెస్ చూసి చాలా రోజులు అవడంతో నాకు అలా అనిపిస్తుందేమో నాకు తెలియదు. ఏది ఏమైనప్పటపికీ నేను థియేటర్ నుంచి బయటకు రాగానే మీరు ఇంకా సినిమాలు చేయాలి అంటుంటే నాకు చాలా ఆనందంగా ఉంది. మీరు ఇంకా కంటిన్యూస్‌గా రావాలి. మంచి సినిమాలు చేస్తుండాలి అని ప్రేక్షకులు అంటుంటే చాలా ఆనందంగా ఉంది" అన్నారు.క్రిటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సురేష్ కొండేటి మాట్లాడుతూ... ముందుగా జీవితగారికి చాలా థ్యాంక్స్. ఈ కార్యక్రమానికి ఇంత అద్భుతంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు.ప్రశ్నలు- జవాబులుబుల్లెట్ సునీల్ తో కంబ్యాక్ ఎలా అనిపించింది?బైకర్ మంచి సినిమా అని చేశాను. ఆ కష్టం ఫలించింది. ఇది ఇలా ఉండాలి ఇలానే ఉండాలి అని నేనేమి ఊహించుకుని చేయలేదు. ఇక ముందు మీరు సెలెక్ట్ చేసుకునే పాత్రలు ఎలా ఉంటాయి?ఇప్పటి వరకు అప్రోచ్ అయిన వాళ్ళు స్టోరీ చెప్పలేదు. పవన్‌స శాస్త్రినేని డైరెక్టన్‌లో ఒక సినిమా చేస్తున్నా. ఇంకా టైలిల్ అనుకోలేదు. ఐ.వి.శశిగారి అబ్బాయితో కూడా చేస్తున్నాను. శశి గారు నాతో "మావారు మంచివారు" సినిమా తీశారు. దానికి కూడాఇంకా టైటిల్ అనుకోలేదు. మీరు ఒక విలన్‌గా రీ ఎంట్రీ ఇస్తారని అనుకున్నాం.. కానీ సాఫ్ట్ క్యారెక్టర్ చేశారు?భవిష్యత్తులో విలన్‌గా వస్తే చేస్తాను. కొన్ని క్యారెక్టర్స్ చేయడం ఈజీ.. హీరోగా చేయాలంటేనే చాల కష్టం. ఎందుకంటే దానికి గ్లామర్ మెయింటైన్ చేయాలి. మన ఎక్స్‌ప్రెషన్స్ బాగా పలకాలి. విలన్ అంటే నో ప్రాబ్లమ్ ఎలా ఉన్నా పర్వాలేదు. సబ్జెక్ట్ బావుంటే పెద్ద హీరోతోనైనా.. చిన్న హీరో సినిమాలోనైనా చేస్తాను.బైకర్ చేస్తున్నప్పుడు పాత జ్ఞాపకాలు ఏమన్నా గుర్తుకు వచ్చాయా?నేను బైక్ జర్నీ ఎప్పుడూ ముగ్గురుతోనే ఉండేది. మా ఫాదర్ అసిస్టెంట్ కమిషనర్‌రగా చేశారు. బైక్ మీద బయటకు వెళితే ఫ్రెండ్స్‌తో కూడా ముగ్గురం కలిసి వెళ్ళేవాళ్ళం. ఒకసారి పోలీసులు పట్టుకున్నారు. సారీ చెప్పి వచ్చాం. బైకర్‌లో హీరో శర్వాకి తండ్రిగా చేశారు. మరే హీరోకైనా తండ్రిగా చేయాలంటే చేస్తారా?క్యారెక్టర్ బావుంటే ఎవరికైనా చేస్తాను. బేసిగ్గా నా నుంచి యాక్షన్ కోరుకుంటారు. అల్లరి ప్రియుడు సీక్వెల్ చేస్తారా?మీరుచూస్తానంటే తప్పకుండా చేస్తాను. (పెద్దగా నవ్వుతూ)జీవితగారిని బైక్ మీద కూర్చోబెట్టి వెళ్ళిన రోజులు గుర్తుకువచ్చాయా?నీలకంఠంగారు ఒక డొక్కు అబంబాసిడర్ ఇచ్చి చెన్నై ఫ్లైట్‌కి ఒకసారి ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళమంటే నేను బుల్లెట్‌లో జీవితను ఎక్కించుకుని వెళ్ళాను. జీవితగారు కాకుండా బ్యాక్ సీట్‌లో ఎవరన్నా ఎక్కిన సందర్భాలు ఉన్నాయా?పెళ్ళికి ముందు ఒక నీగ్రో అమ్మాయితో సినిమాకి వెళ్ళాం. టికెట్ దొరకలేదు. ఆ అమ్మాయిని కూర్చోబెట్టుకుని బండి మీద ఒక రౌండ్ వేశాను. ఆ అమ్మాయి పేరు గ్లోరియా. మీ సినిమాలు రీరిలీజ్ చేస్తారా ఏ చిత్రాలయితే బావుంటాయి?డిస్ట్రిబ్యూటర్లు చెపుతారు. ఏవి ఆడతాయో. అల్లరిప్రియుడు అయితే బావుంటుంది. ఎంటర్‌టైన్మెంట్ ఉంటుంది. మీ ఫ్యామిలీ అంతా కలిసి సినిమా చేసే ఆలోచన ఏదైనా ఉందా?అవును చేయాలనుకుంటున్నాం. ఇద్దరు ముగ్గురు డైరెక్టర్స్ మంచి కథతో వస్తామని చెప్పారు. ప్రొఫెషనల్‌గా డబ్బుకోసం చేసేవి కొన్నుంటాయి. పేరు కోసం చేసేవి కొన్నుంటాయి. మీరు ఎలాంటి చిత్రాలు చేయాలనుకుంటున్నారు?బైకర్‌లాగా రెండూ కలిసి వస్తే బావుంటాయి. మంచి పాత్ర... మంచి పారితోషికం రెండూ ఉండాలని కోరుకుంటున్నాను. జీవిత నటించడానికి ఎందుకు ఒప్పుకోరు?జీవిత లేకపోతే నా జీవితం లేదు. తను ఎక్కడికన్నా వెళితే చాలా కష్టం.. పిల్లలకు నాకు తను ఎప్పుడూ ఉండాలి. రాజకీయాల్లోకి వెళితే ఇంకా కష్టం. ఫ్యామిలీకి తను దగ్గరగా ఉండాలి.చీరంజీవి సినిమాలో విలన్ ఆఫర్ వస్తే చేస్తారా?చేస్తాను తప్పకుండా. నాకు అదేమీ లేదు. మీరు ఎన్నో దానధర్మాలు చేశారు. ఇప్పుడు అవే మీ కుటుంబాన్ని కాపాడుతోందని అనుకోవచ్చా??నువ్వు చేసే ధర్మమే నిన్ను కాపాడుతుంది అని కచ్చితంగా నేను నమ్ముతాను. ప్రస్తుతం మీరు ఏ పార్టీలో ఉన్నారు?పాలిటిక్స్ అనేది చాలా పెద్ద పని. చాలా ఖర్చుతో కూడుకుని ఉంటుంది. సినిమాలు పాలిటిక్స్ రెండూ చేయాలంటే కష్టం. అందుకే వద్దు అనుటకున్నాను. నా ఇష్టంతోనే జీవితని పాలిటిక్స్‌కి తీసుకెళ్ళా నాకు మాట్లాడటం రాదు కాబట్టి జీవిత బాగా మాట్లాడుతుందని ఆమెని తీసుకెళ్ళేవాడిని.విజయ్ పొలిటికల్ ఎంట్రీపై మీ అభిప్రాయం?విజయ్‌గారు రాజకీయాల్లోకి రావడం మంచిదే. ఇంత మంచి రెస్పాన్స్ రావడం అనేది చాలా గ్రేట్. అప్పట్లో ఎమ్‌జేఆర్ తరువాత ఆయనకే ప్రజల నుంచి అంత రెస్పాన్స్ వచ్చింది.మీరు చూసిన సబంధాలే మీ పిల్లలు చేసుకుంటారా? ప్రస్తుతానికి ఆలాగే ఉన్నారు. శివాని శివాత్మికకి సంబంధాలు వస్తున్నాయి. కానీ పిల్లలు అప్పుడే చేసుకోము అంటున్నారు. కొన్నిరోజులు ఇంకా మేము యాక్టింగ్ చేయాలి అంటున్నారు.

## డ్రాగన్ మూవీలో ఆలియా భట్ ?

జూనియర్ ఎన్టీఆర్, దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలు నెలకొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 'డ్రాగన్' అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ఒక కీలక పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. గతంలో రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్ చిత్రంలో తారక్, ఆలియా కలిసి నటించి మెప్పించగా, మరోసారి ఈ జంట వెండితెరపై కనిపించబోతుండటం అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ సినిమాలో ఆలియా భట్ కేవలం గ్లామర్ పాత్రకే పరిమితం కాకుండా, కథను మలుపు తిప్పే ప్రాధాన్యత ఉన్న పాత్రలో కనిపిస్తారని సమాచారం. ఇప్పటికే కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా ఎంపికైనట్లు ప్రచారం జరుగుతుండగా, ఆలియా కూడా చేరితే సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండే అవకాశం ఉంది. దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇప్పటికే ఆలియాను సంప్రదించారని, దానికి ఆమె సానుకూలంగా స్పందించారని టాక్ నడుస్తోంది, అయితే దీనిపై చిత్ర యూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా 'కలరిపయట్టు' వంటి మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారు. ప్రశాంత్ నీల్ మార్క్ హై-వోల్టేజ్ యాక్షన్‌కు ఆలియా వంటి టాలెంటెడ్ నటి తోడైతే, ఈ పాన్-ఇండియా చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు.



## హై జవానీ తో ఇష్క్ హోనా హై' ఫస్ట్ లుక్ విడుదల




బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ మరియు పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ బాలీవుడ్ చిత్రం 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' . ఈసినిమా నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే ట్రయాంగిల్ లవ్ స్టోరీ అని తెలుస్తుంది. లెజెండరీ దర్శకుడు డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 46వ చిత్రమిది. ఆయన తన కుమారుడు వరుణ్ ధావన్‌తో కలిసి మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. టిప్స్ ఫిలిమ్స్ అధినేత రమేష్ తౌరానీ, మాక్సిమిలియన్ ఫిలిమ్స్ తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**